


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


### మీ ఇంట్లో ఆడవాళ్లు లేరా?..




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 164 | శనివారం 20 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## బ్యాంకర్ల కమిటీ సమావేశంలో
# రుణాలపై చర్చ



### రూ.3,86,249కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడి
### సిఎం చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల కమిటీ భేటీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఏపీ సచివాలయంలోని 5వ బ్లాక్‌లో శుక్రవారం మధ్యాహ్నం 235వ బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సీఎం చంద్రబాబు చర్చించారు. వ్యవసాయ రంగం, ఎంఎస్ఎంఈలు, స్వయం సహాయ సంఘాలు, కౌలు రైతులకు అందించిన రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.3,86,249కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబుకు బ్యాంకర్లు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1,17,357కోట్లు, ప్రాధాన్య రంగానికి రూ.5,19,693కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో రుణాల పంపిణీ 137 శాతం మేర ఉన్నట్లు సీఎం చంద్రబాబుకు తెలిపారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం




### విజయవంతంగా సూపర్ సిక్స్ హామీలు
### కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయంలో రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం,జూన్19(ఆర్ఎన్ఎ):కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ రెండేళ్లలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలు దశలవారీగా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో 'కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాకు మణి హారమైన మూలపేట పోర్టు



# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

### మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
### జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్

హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా

# గండిపేట భూకబ్జా కేసు
## షరతులతో బ్రహ్మానాయుడికి బెయిల్

గండిపేట భూకబ్జా కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడికి బెయిల్ మంజూరు అయ్యింది. ఆయనకు రంగారెడ్డి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. ప్రతి 15 రోజులకు ఒకసారి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. రూ.20 వేల చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని రంగారెడ్డి న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను, విచారణను ప్రభావితం చేసే విధంగా ప్రవర్తించవద్దని షరతుల్లో పేర్కొంది. ఫేక్ జీవో కేసులో ఇప్పటికే ఈవోడబ్ల్యూ పోలీసులు మూడు రోజుల పాటు బొల్లా బ్రహ్మానాయుడిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ ముగిసిన తర్వాత ఆయనను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ బొల్లా బ్రహ్మానాయుడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి

కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు

మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి



### నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి
### బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు
### టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

'బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ట్రంప్, మెలోనీ మధ్య 'ఫోటో' చిచ్చు..
## దౌత్యపరమైన సంక్షోభం



**ఫోటో కోసం ఇటలీ ప్రధాని బతిమాలారని డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య**

**ట్రంప్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన జార్జియా మెలోనీ**

**ట్రంప్ వ్యాఖ్యలు ఇటలీని అవమానించేలా ఉన్నాయని ఆగ్రహం**

**నిరసనగా అమెరికా పర్యటనను రద్దు చేసుకున్న ఇటలీ విదేశాంగ మంత్రి**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య మాటల యుద్ధం పతాక స్థాయికి చేరింది. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ-7 సదస్సు సందర్భంగా తనతో ఫోటో దిగేందుకు మెలోనీ ప్రాధేయపడ్డారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దౌత్య వివాదానికి దారితీశాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇటలీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.

# రాహుల్ ప్రధానిగా ఉంటేనే దేశ ప్రజలకు క్షేమం

### తెలంగాణలో మూడు రోజులు రిజిస్ట్రేషన్లు బంద్..






### 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్

రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ఉంటేనే దేశ ప్రజలు క్షేమంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రాహుల్ 56వ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. 200 కిలోల కేకును చిన్నారులతో కలిసి జగ్గారెడ్డి, ఆయన భార్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల కట్ చేశారు. 350 మంది చిన్నారులకు సైకిళ్లను పంపిణీ చేశారు. రాహుల్ తల్లి, తండ్రి, నానమ్మ, తాత, ముత్తాతలు దేశం

**సంగారెడ్డిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**

**రాహుల్ తల్లి, తండ్రి, నానమ్మ, తాత, ముత్తాతలు ఈ దేశం కోసం ఏం చేశారో నేను చెబుతా..**

**ఈ దేశానికి మోదీ ఏం చేశారో మీరు చెబుతారా?**

**నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని సంబరాలు చేసుకునే హక్కు మీకు లేదు**

**ఇక్రిశాట్, ఐఐటీ, భెల్, ఓడీఎఫ్, బీడీఎల్‌లాంటి కేంద్ర సంస్థలను సంగారెడ్డి జిల్లాకు కాంగ్రెస్ ఇచ్చింది.. మరి బీజేపీ ఏమిచ్చిందో చెప్పాలి?**

# రామమందిరంలో ఏం జరుగుతోంది?..

### నిర్వహణపై మిశ్రా సంచలన వ్యాఖ్యలు

రామమందిర విరాళాల వివాదం

నిర్వహణ వ్యవస్థపై నృపేంద్ర మిశ్రా ఆందోళన

మొత్తం యంత్రాంగాన్ని మార్చాలని సూచన

విరాళాల లెక్కల్లో లోపాల ఆరోపణ

పర్యవేక్షణ బలహీనంగా ఉందన్న మిశ్రా



దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన అయోధ్య రామమందిరం ఇప్పుడు విరాళాల వివాదంతో వార్తల్లో నిలిచింది.

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ట్రంప్, మెలోనీ మధ్య 'ఫోటో' చిచ్చు.. దౌత్యపరమైన సంక్షోభం

దీనికి నిరసనగా తమ విదేశాంగ మంత్రి అమెరికా పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

ఇటలీకి చెందిన లా-7 టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "ఆమె నాతో ఫోటో దిగాలని ఎంతగానో ఆశించారు. నన్ను బతిమాలారు. నిజానికి నేను ఆమెతో మాట్లాడాల్సిన అవసరం లేకపోయినా, జాలితో ఫోటో దిగాను" అని ట్రంప్ పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలపై ఇటలీ ప్రధాని మెలోనీ 'ఎక్స్' వేదికగా ధీటుగా స్పందించారు. "ట్రంప్ చెబుతున్నవన్నీ కల్పితాలని, నేను గానీ, నా దేశం ఇటలీ గానీ ఎవరినీ బతిమాలుకోవడం అంటూ జరగదు" అని ఆమె స్పష్టం చేశారు. మిత్రపక్షాల పట్ల ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ప్రత్యర్థుల పట్ల మృదువుగా వ్యవహరించడం ఆశ్చర్యకరమని ఆమె విస్మయం వ్యక్తం చేశారు. ఈ ఉదంతంపై ఇటలీ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రంప్ వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని, అవి యావత్ ఇటలీని అవమానించేలా ఉన్నాయని పేర్కొంటూ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజానీ జూన్ 21-22 తేదీల్లో జరగాల్సిన తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. రక్షణ మంత్రి గైడో క్రొసెట్టో సహా ఇతర మంత్రులు సైతం ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.

## రామమందిరంలో ఏం జరుగుతోంది?..

ఈ వ్యవహారం రాజకీయ దుమారానికి దారి తీస్తుండగా తాజాగా రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి.మందిర నిర్వహణ వ్యవస్థలో తీవ్రమైన లోపాలున్నాయని, మొత్తం యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని 'ఇండియా టుడే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నృపేంద్ర అభిప్రాయపడ్డారు. అనుభవం ఉన్న నిపుణుల చేతుల్లో నిర్వహణ బాధ్యతలు ఉండాలని సూచించారు. విరాళాల లెక్కల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆలయ ఉద్యోగి ఇంటి నుంచి నగదు స్వాధీనం కావడం కలకలం రేపింది. అనంతరం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. విరాళాల రిజిస్టర్లు, భద్రతా రికార్డులు, సీసీటీవీ ఫుటేజీలను అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే 'శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్'ఈ ఆరోపణలను ఖండించింది. తమ ఖాతాలు సక్రమంగా ఉన్నాయని, ఎలాంటి అవకతవకలు గుర్తించలేదని ట్రస్ట్ చెబుతోంది. ఈ వివాదం తనను వ్యక్తిగతంగా చాలా బాధించిందని నృపేంద్ర మిశ్రా తెలిపారు. ముఖ్యంగా రామమందిర నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న సమయంలో ఇలాంటి ఆరోపణలు రావడం విచారకరమన్నారు. ప్రస్తుతం ఆలయ నిర్వహణలో ఎక్కువ మంది స్వచ్ఛంద సేవకులే పనిచేస్తున్నారని నృపేంద్ర తెలిపారు. కానీ ఎవరి బాధ్యత ఏంటో స్పష్టంగా రాతపూర్వక ఆదేశాలు లేవని, పని విభజన కూడా సక్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో దాదాపు 1,500 మంది వివిధ పనుల్లో పాల్గొంటున్నారని, ఇంత పెద్ద వ్యవస్థను కేవలం అనధికారిక పద్ధతుల్లో నడపడం సరైన విధానం కాదన్నారు. భక్తుల విరాళాల నిర్వహణకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని కూడా వెల్లడించారు. 2023 నుంచి 2025 మధ్య జారీ చేసిన పలు ఆదేశాలను తాను పరిశీలించానని చెప్పారు. విరాళాల లెక్కింపు గదిలోకి వెళ్లే సిబ్బంది ఏ దుస్తులు ధరించాలి, లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు ఎలా తనిఖీలు చేయాలి వంటి అంశాల వరకు నిబంధనలు ఉన్నాయని మిశ్రా తెలిపారు. అయితే అవి పూర్తిగా అమలు కాలేదన్న సమాచారం తనకు అందిందన్నారు. భక్తులు నగదు మాత్రమే కాదు, బంగారు ఉంగరాలు, నగల వంటి విలువైన వస్తువులను కూడా విరాళంగా సమర్పిస్తారని గుర్తుచేశారు. అలాంటి సమయంలో నగదు, నాణేలు, విలువైన లోహాల లెక్కల్లోనూ లోపాలు జరిగినట్లు తనకు అనిపిస్తోందన్నారు. అసలు సమస్య కేవలం లెక్కల దగ్గరే లేదని, పర్యవేక్షణ వ్యవస్థ కూడా బలహీనంగా ఉందని మిశ్రా వ్యాఖ్యానించారు. బ్యాంకు ప్రతినిధులు, ట్రస్ట్ ప్రతినిధులు మొత్తం ప్రక్రియను పర్యవేక్షించాల్సి ఉన్నా, అది ఆశించిన స్థాయిలో జరగలేదని తెలిపారు. విరాళాలు లెక్కించిన తర్వాత వాటిని బ్యాంకులకు తరలించే దశలో కూడా తగిన పర్యవేక్షణ లేదన్నారు. ఎక్కడో ఓచోట పర్యవేక్షణలో లోపం జరిగిందని అభిప్రాయపడ్డారు. నిజాయతీతో పాటు కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని, ఈ రెండు అంశాల్లోనూ వైఫల్యం కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో మూడు రోజులు రిజిస్ట్రేషన్లు బంద్..

తెలంగాణవ్యాప్తంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, ఇతర అనుబంధ ఆన్‌లైన్ సేవలు మూడు రోజుల పాటు నిలిచిపోనున్నాయి. సర్వర్ల నిర్వహణ, అప్‌గ్రేడేషన్ పనుల కారణంగా జూన్ 26 నుంచి 28వ తేదీ వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పష్టం చేసింది.దాదాపు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న ఈ కీలకమైన నిర్వహణ పనుల ద్వారా సర్వర్ల పనితీరును, భద్రతను మరింత మెరుగుపరచనున్నట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత వేగవంతమైన, సులభతరమైన సేవలు అందించడమే ఈ అప్‌గ్రేడేషన్ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ షట్‌డౌన్‌ను సెలవు దినాల్లో నిర్ణయించారు. జూన్ 26న మొహర్రం పబ్లిక్ హాలిడే, జూన్ 28 ఆదివారం కావడంతో కేవలం ఒకే ఒక పనిదినమైన జూన్ 27 (శనివారం) మాత్రమే సేవలపై ప్రభావం పడనుంది. ఇప్పటికే జూన్ 27వ తేదీ కోసం స్లాట్లు బుక్ చేసుకున్న వారికి, వాటిని జూన్ 25వ తేదీకి మార్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మూడు రోజుల పాటు రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్, ఆన్‌లైన్ పోర్టల్స్‌లు పనిచేయవు. జూన్ 29వ తేదీ నుంచి సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని, పౌరులు దీనికి అనుగుణంగా తమ పనులను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

## సమగ్ర పంటల విధానమే మేలు !

దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబురిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతులెత్తేస్తున్నాయి. ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బిఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి.ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను, కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది. ఈ క్రమంలో ఁరాష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ఫ్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5-10శాతం వరకు కొనుగోలుకు అనుమతి ఇస్తుంది. ఒత్తిడి తెచ్చినర రాష్ట్రాలకే ఈ వెసులబాటు ఉంటుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం.. మక్కలను మాత్రం అసలే కొనుగోలు చేయదు. ఎంత ఉత్పత్తి అయినా సరే ఒక్క గింజ కూడా కొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. నేరడి బ్యారేజ్ అంతర్రాష్ట్ర వివాద పరిష్కారానికి కేంద్రంతో చర్చించి గెజిట్ నోటిఫికేషన్ సాధించామని వివరించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. అందువల్ల దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## బ్యాంకర్ల కమిటీ సమావేశంలో రుణాలపై చర్చ

ఈ సందర్భంగా బ్యాంకర్లకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. మరోవైపు రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత విస్తరించేలా సహకారం అందించాలని కోరారు. కాగా, ఎస్ఎల్‌బీసీ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో ఆశిష్ పాండే, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగర్వాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏవో బషీర్, నాబార్డ్ జీఎం కేవీఎస్ ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

## కేంద్రానిది అప్పడూ, ఇప్పడూ మొండివైఖరే

ధాన్యం కొనుగోళ్లలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించిందని, అయినా ఆనాటి సిఎం కెసిఆర్ ఏనాడూ రైతులకు అన్యాయం చేయలేదని, మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు అండగా నిలిచి ఊరూరా కొనుగోలు కేంద్రాలతో పంటలు కొనుగోలు చేయించిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉత్పత్తి అయిన మొత్తం ధాన్యంలో 3వ వంతు, ఇతర పంటల్లో 25శాతం కొనుగోలు చేయడం ఇప్పుడే అమలుచేసిన కొత్త విధానం కాదు. నాడు బీఆర్ఎస్ సర్కార్ హయాంలోనూ కేంద్ర ప్రభుత్వం ఇదే వైఖరిని అవలంబించింది. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోమని అనేక ఇబ్బందులకు గురిచేసింది. ఒక దశలో అప్పటి సీఎం కేసీఆర్ ఏకంగా కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ రైతుల తరఫున పెద్ద పోరాటమే చేశారు. అయినప్పటికీ కేంద్రం తెలంగాణ రైతుల

పట్ల తన వివక్షను వీడలేదని గుర్తు చేశారు. ఉత్పత్తి అయిన మొత్తం పంటను కేంద్రమే కొనుగోలు చేయాలని తామూ పోరాడామని అన్నారు. కేంద్రం నిరాకరించినా రాష్ట్రం ముందుకు వచ్చి ధాన్యం సేకించిందని వేముల అన్నారు.కానీ ప్రస్తు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని చెబుతున్నది. ఈ నేపథ్యంలో ఓ వైపు కేంద్రం 25శాతం పంటల్ని మాత్రమే కొనుగోలు చేయడం, మిగిలిన పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరాకరిస్తుండటంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరకంగా మారింది. పంటల కొనుగోళ్లపై ఇటు రాష్ట్రం, అటు కేంద్రం చేతులెత్తేస్తుండటంతో మిగిలిన పంట పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలనే ప్రశ్నలు ఉత్పత్తి అవుతున్నాయి. బహిరంగ మార్కెట్లో విక్రయిద్దామంటే మద్దతు ధర దక్కే పరిస్థితి లేదు. తప్పని పరిస్థితుల్లో విక్రయించిన రైతులు నష్టాలు మూటగట్టుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతువ్యతిరేక చర్యలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తుల విక్రయం దైవాధీనంగా మారిందని అన్నారు. పెట్టుబడి పెట్టి పంటలు పండించిన రైతులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కేంద్ర సహాయ నిరాకరణతో రాష్ట్ర రైతుల కోసం నాడు కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

## అట్టహాసంగా యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ

చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ.36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు. రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10కోట్లతో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియం ఆధునికీకరణకు కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.4కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వలో మినీ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.4కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టుల నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.3.50కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి, రూ.2.65కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మినీ స్టేడియాలకు భూమిపూజ చేశారు. రూ.2.50కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణానికీ కొబ్బరికాయ కొట్టారు సీఎం రేవంత్. రూ.5.70 కోట్లతో బాలికల కోసం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభించారు. రూ.35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రితో కిట్లను అందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 15వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ చారిత్రాత్మక వేడుకకు రాష్ట్రంలోని ప్రభుత్వ బడులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), ప్రభుత్వ గురుకులాలు, విద్యా వసతి గృహాల నుంచి దాదాపు 15 వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల రకాన్ని బట్టి వారి అవసరాలకు తగినట్లుగా ఈ కిట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా డిజైన్ చేసింది.

## హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది.ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## గండిపేట భూకబ్జా కేసు

వాదనలు ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యేకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, కస్టడీలో మాజీ ఎమ్మెల్యే సరైన సమాధానాలు చెప్పలేదని, ఏ ప్రశ్నలు అడిగా తనకు తెలీదని మాత్రమే చెప్పారని, తాము ఆశించిన స్థాయిలో విచారణకు సహకరించలేదంటూ న్యాయస్థానం దృష్టికి పోలీసులు తీసుకెళ్లారు. కస్టడీ పూర్తి అయినందుకు బెయిల్ పొందేందుకు అర్హుడే అంటూ బొల్లా బ్రహ్మనాయుడు తరఫు న్యాయవాదులు వాదించారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు రంగారెడ్డి జిల్లా కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.

## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

## రాహుల్ ప్రధానిగా ఉంటేనే దేశ ప్రజలకు క్షేమం

కోసం తమ జీవితాలు త్యాగం చేశారని జగ్గారెడ్డి చెప్పారు. నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని గొప్పలు చెప్పుకొంటున్న మోదీ.. ఈ 12 ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని బీజేపీ నేతలకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ హయాంలోనే సంగారెడ్డి జిల్లాకు ఐఐటీ, ఇక్రిశాట్, బీడీఎల్, బీహెచ్ఈఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ లాంటి కేంద్ర సంస్థలు మంజూరయ్యాయన్నారు. బీజేపీ హయాంలో ఒక్కటయినా తెచ్చారా అని ప్రశ్నించారు. దేవుళ్లను ఎవరూ పూజించకుండా బీజేపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని జగ్గారెడ్డి దుయ్యబట్టారు.

# టీడీపీ రాజకీయ కక్షతోనే బండి నిత్యానందరెడ్డి అరెస్ట్.

### జైలు నుండి విడుదలైన నిత్యానందరెడ్డి ని పరామర్శించిన రెడ్యం.

**కడప నంది పత్రిక ప్రతినిధి** అలంఖాన్‌పల్లెకు చెందిన కలమల్ల పెద్ద దస్తగిరి హత్య కేసులో మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డిని అరెస్ట్ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యేనని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. బుధవారం సాయంత్రం కడప కేంద్ర కారాగారం నుంచి బెయిల్‌పై విడుదలైన బండి నిత్యానందరెడ్డిని గురువారం ఆయన నివాసంలో పరామర్శించిన రెడ్యం, జరిగిన పరిణామాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి నిత్యానందరెడ్డి తనను ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని, రాజకీయ ఒత్తిళ్లతోనే ఈ కేసులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. రెడ్యం



వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, హత్యకు గురైన పెద్ద దస్తగిరి భార్య కలమల్ల రమణమ్మ స్వయంగా తమ కుటుంబానికి ఎలాంటి బినామీలు లేరని, వైఎస్సార్సీపీ నేతలతో పాటు టీడీపీ నాయకులతో కూడా తమకు సత్సంబంధాలు ఉన్నాయని బహిరంగంగా చెబుతున్నప్పటికీ, ఆ విషయాలను పూర్తిగా పక్కనపెట్టి బండి నిత్యానందరెడ్డిని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాజకీయంగా బలపడుతున్న నాయకుడిని లక్ష్యంగా చేసుకుని, వైఎస్సార్సీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకే ఉద్దేశపూర్వకంగా కేసులో ఇరికించి జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్న నాయకులపై ఇలాంటి తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని, బండి నిత్యానందరెడ్డి ఎలాంటి తప్పూ చేయలేదని కోర్టులో నిరూపితమై "కడిగిన ముత్యంలా" నిర్దోషిగా బయటపడతారని రెడ్యం ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో నిరపరాధులను వేధించే చర్యలను వైఎస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తుందని, ఇలాంటి చర్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు సింగమల వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, కాజీపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు ముత్తూరు రమణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలు కొండంత అండ

### కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి....



**నందిపత్రిక ప్రతినిధి, కడప వైఎస్ఆర్ జిల్లా, (జూన్ 19)** పార్టీ శ్రేణులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందు ఉండే గొప్ప మనసున్న నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, ఒక మహిళ కార్యకర్త తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధితురాలు పరిస్థితిని వినగానే వెంటనే స్పందించి ఆయన ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే వైద్యులతో స్వయంగా మాట్లాడాలి. మహిళా కార్యకర్త తక్షణమే ఆపరేషన్ జరిగేలా దానికి కావలసిన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోమని. ఆమెకు కొన్నంత దయ్యాన్ని ఇచ్చారు వైయస్ఆర్పి ముఖ్య నాయకులు మాజీ డిప్యూటీ సీఎం ఆంజద్ భాషా, మాజీ మేయర్ పాకా సురేష్, రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, మాజీ కార్పొరేటర్ చిగురుపాటి త్యాగి, వెంకటసుబ్బమ్మ, మరియు ఇతర పార్టీ ముఖ్య నేతలు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యకర్తలు తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ పార్టీకి మరియు నాయకత్వానికి అండ గా, దండగ నిలుస్తున్నటువంటి ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించి మన రవీంద్రనాథ్ రెడ్డి లాంటి నాయకుడు ఉండటం మనకందరికీ గర్వకారణం అన్నారు.

# నంద్యాల నడిబొడ్డులో టెక్కె లో పొంగిపొర్లుతున్న మురుగునీరు.







### మూడునెలలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలు.
### సచివాలయం ఉన్నా ప్రయోజనం లేదు.
### శానిటేషన్ అధికారులు,మేస్త్రి లు ఉన్నారా.

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 19 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం నడిబొడ్డు టెక్కె సమీపంలో కాల్వలు పొంగిపొర్లుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. గత మూడునెలలుగా ఈ ప్రాంతంలో కాల్వలు నిండి మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నా పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగునీరు వల్ల దోమలు అధికంగా ఉండడం, శరీరంపై గుల్లలు వస్తున్నాయని పేర్కొంటున్నారు. సమీపంలో సచివాలయం ఉన్నా అక్కడ ఎప్పుడు ఎవరు ఉంటారో అర్థం కానీ పరిస్థితి. శానిటేషన్ అధికారులు,మేస్త్రీలు ఉన్నారా అని ప్రజలు ప్రశ్నించడం విశేషం. మున్సిపల్ అధికారులు ఎప్పుడైనా వర్షాకాలం వచ్చిందంటే ప్రధాన కాల్వల్లో పూడికలు తొలగిస్తారు కానీ సందు, గోందు లలో కాల్వల్లో పూడికలు తీసే ఆలోచన లేదని అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలోనే ఎన్జీఓ కాలనీ,లలిత నగర్ సమీపంలోని రామాలయం ముందు ఉన్న కాల్వల్లో చెత్తా చెదారం,ప్లాస్టిక్ బాటిల్స్,టిఫిన్ సెంటర్లకు సంబంధించిన కవర్లు,అరటి ఆకులు,టెంకాయి చిప్పలు పడి నిండుకున్నా అధికారులకు కనిపించడం లేదు. మున్సిపల్ అధికారులు ప్రధాన రహదారులు కాదు,అన్ని వార్డుల్లో కాల్వల పరిస్థితి చూడాలని ప్రజలు కోరుతున్నారు. అన్ని ప్రాంతాల్లో పూడికలు తీయాలని ప్రజలు కోరుతున్నారు.



# మాధవినగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే'

### ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశం



**నంది పత్రిక, కల్లూరు** మాధవినగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్-డే (ప్రజా సమస్యల పరిష్కార వేదిక -ౣా+=ా) కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుండి ఆమె స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ పరిధిలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల వినతులను అత్యంత ఓర్పుతో ఆలకించిన గౌరు చరితారెడ్డి , వాటిపై సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, తక్షణమే పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యతని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు అర్జీదారులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణ రెడ్డి



### చదరంగం మేధో శక్తిని, ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 19 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో అమెచ్యూర్ నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని,చదరంగం క్రీడ విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచే క్రీడా అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మేధో శక్తిని,ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. నిరంతర సాధన ద్వారా చదరంగంలో మెలకువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి,డాక్టర్ రవి కృష్ణ చెస్ బోర్డుపై పావులు కదిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్ సుజాత, కోచ్ సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే పై తహసీల్దార్ విచారణ

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 19 :** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై తహసిల్దార్ పద్మావతమ్మ శుక్రవారం బండి ఆత్మకూరులో విచారణ నిర్వహించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి నేరుగా అందేలా ప్రభుత్వ చర్యలలో భాగంగా మూడు నెలల క్రితం ఈ సర్వేను గ్రామాలలో నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సచివాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. ఈ కుల గణనకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వాటిని సరిదిద్దేందుకు శుక్రవారం నాటి నుండి ఈనెల 24వ తేదీ వరకు కులాలకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వీటిలో ఏదైనా తప్పులు ఉంటే రెవెన్యూ శాఖ ద్వారా విచారించి తప్పులను సరి చేయడం జరుగుతుందని తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. దీనికి సంబంధించి గ్రామంలో పలువురి ఇళ్ల వద్దకు వెళ్లి తాసిల్దార్ కుల గణనకు సంబంధించి విచారించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో పాటు బండి ఆత్మకూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, జాకీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# అభ్యంతరాలు ఉంటే అధికారులను సంప్రదించండి

### - సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కెపిఆర్ శర్మ

**కొత్తపల్లి - నంది పత్రిక :** యూనిఫైడ్ ఫ్యామిలి సర్వే, హౌసోల్డ్ సర్వేలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ, ముసలి మడుగు గ్రామప్రత్యేక అధికారి కెపీఆర్.శర్మ సూచించారు. శుక్రవారం గ్రామం నందు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలి సర్వేలో సంబంధించిన గృహసంబంధ వివరాలను గ్రామ ప్రజలకు, పెద్దలకు స్వర్ణ గ్రామ సిబ్బందికి కనబడే విధంగా సంబంధిత స్వర్ణ గ్రామములు యందు అతికించాలని సూచించారు. ఆధార్ కార్డు, కులం పరంగా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకముగ 19 వ తేది నుండి 24వ తేదీ లోపు సంబంధిత స్వర్ణ గ్రామ కార్యాలయం నందు అందచేయ వలెనని చెప్పారు. కులముకు సంబంధించిన వివరములు ఆన్లైన్ ద్వారా 19 నుండి 27వ తేదీ లోపు నమోదు చేసుకొవచ్చునన్నారు. నాన్ క్యాస్టు కు సంబంధించిన వివరములను 19వ తేదీ నుండి 26వ తేదీ లోపు పరిష్కారము కొరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకొన వలెనని గ్రామ ప్రజలకు సూచించారు.



# ఓటర్, ఆధార్ కార్డు ఆధారంగా ఎస్.ఐ.ఆర్. సర్వే జరపాలి..

**ఎస్ ఐ ఆర్ పార్టీలకు అతీతంగా జరిపి ప్రజలకు అవగాహన కల్పించాలి..**

**ఎస్ ఐ ఆర్ సర్వే పారదర్శకంగా అమలుచేయాలి.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ డిమాండ్.**

**బద్వేల్ జూన్ 19నంది పత్రిక:** సర్ పైన అనేక అనుమానాలు వస్తున్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించాలని కోరుతూ శుక్రవారం బద్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం జేవి భవనం నందు జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడుతూ... ఎస్ఐ ఆర్ లో జరుగుతున్న అనేక అనుమానాలు, దారితీస్తున్న సర్వేలకు ఎన్నికల కమిషన్ బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. బి ఎల్ ఓ లు సర్వే లెక్కలు తీసుకునేటప్పుడు ఆధార్, ఓటర్ కార్డులు అందరి దగ్గర ఉంటాయి కాబట్టి కనీస ప్రామాణికంగా చూడాలని వారు కోరారు. ప్రభుత్వం వారు అందించిన ఏ ఒక్క ఆధారాన్ని అయిన పరిగణలోకి తీసుకొని అధికారులు జాగ్రత్త వహించాలని, నిజమైన ఓటరుకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని,వారు డిమాండ్ చేశారు. నూటికి 70 మంది ఓటర్లకు, జనన ధ్రువీకరణ పత్రాలు, భూమి రెవెన్యూ పత్రాలు, మెట్రికులేషన్ సర్టిఫికెట్లు, నివాసపు రుజువులు గ్రామాలలోనూ, పేదల పేటలోనూ ఉండవని గుర్తించాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. సర్వేలు హేతుబద్ధంగా జరగాలని వారుకోరారు . పేదల, అణగారిన వర్గాల, చదువులు, ఆస్తులు లేని వారి ఓట్ల హక్కులను కోల్పోయే పరిస్థితిని తీసుకోని రాకూడదని వారు తెలిపారు. బతుకుతెరువు కోసం వలస కార్మికులుగా వెళ్లినవారు, ఇతర దేశాలకు ఉపాధి కోసం తరలినవారు, పక్క రాష్ట్రాలలో, పక్క జిల్లాలలో ఉపాధి కొరకై ఉద్యోగరీత్యా వెళ్ళిన వారు మూడు నెలలకు ఒక మారు, మూడు సంవత్సరాల ఒక మారు వచ్చి వెళుతూ ఉంటారని, వారి ఉపాధి ఉన్న పనిప్రదేశంలో వాళ్లకు ఓట్లు, సిటిజన్షిప్ ఉండదని అటువంటివారిని ఇరుగుపొరుగు వారిని విచారించి జన్మస్థలమైన స్థానికంగానే ఓట్లు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శులు పివి రమణ ఇమ్మానియేల్ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, పొంగూరు నాగరాజు పాల్గొన్నారు




# నారపురెడ్డి కుంటలో ఎక్సైజ్ అధికారుల అవగాహన సదస్సు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 19:** గిరిజనులు సారా వృత్తికి స్వస్తి చెబితే, అటువంటి వారిని గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0‘ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సాధు రవికుమార్ సూచనల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి కుంట చెంచుగూడెంలో నాటు సారా తయారీ అమ్మకాల నివారణ పై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో ఎక్సైజ్ శాఖల అధికారులతో పాటు, మండల విద్యాశాఖ అధికారి యశోద తోపాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. నాటు సారా తాగడం వల్ల, అమ్మడం వల్ల, జరిగే నష్టాలను గురించి వివరిస్తూ, సారా వృత్తికి స్వస్తి చెప్పి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల ద్వారా గౌరవప్రదమైన జీవితాలను సాగించాలని పిలుపునిచ్చారు. నాటు సారా తయారీని పూర్తిగా మానుకుంటే ప్రభుత్వం తరపున 15వేల రూపాయల ఆర్థిక సాయం అందించి కూరగాయల వ్యాపారం కిరాణా దుకాణాలు గొర్రెలు బర్రెల పెంపకం వంటి స్వయం ఉపాధి మార్గాలను కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. యువకులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి డిఆర్డిఏ ఉపాధి హామీ పథకం ద్వారా డ్రైవింగ్ టైలరింగ్ కంప్యూటర్స్ వంటి కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని అన్నారు. చెంచుగూడెంలలోని పిల్లల భవిష్యత్తు కొరకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా సీట్లు ఇప్పించి వారి ఉన్నత చదువులకు పోటీ పరీక్షలకు మెటీరియల్స్ అందించి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాటు సారా మహమ్మారి వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై చెంచులకు అవగాహన కల్పించారు.

# రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత: కమ్మరి పార్వతమ్మ




**నంది పత్రిక, కల్లూరు** పుట్టపర్తి నియోజకవర్గంలోని సాయి ఆరామంలో శుక్రవారం నిర్వహించిన “రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం“ నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు మరియు సుపరిపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సామాజికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మండల కన్వీనర్లు, కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పొదుపు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కర్నూలులో బైక్ దొంగల ముఠా అరెస్ట్ 6 మోటార్ సైకిళ్లు స్వాధీనం!



**నంది పత్రిక కర్నూలు క్రైమ్** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ) పరిసర ప్రాంతాల్లో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను కర్నూలు త్రీటౌన్ మరియు క్రైమ్ కంట్రోల్ స్క్వాడ్ (జజూ) పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ. 5 లక్షల విలువైన 6 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు:** పోలీసుల కథనం ప్రకారం.. రెండు నెలల క్రితం (ఏప్రిల్ 1న) రాత్రి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పీజీ డాక్టర్గా విధులు నిర్వహిస్తున్న వై. నిరంజన్ అనే వ్యక్తి తన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ను హాస్పిటల్ మెయిన్ ఔట్ గేట్ వద్ద పార్క్ చేశారు. విధులను ముగించుకుని వచ్చి చూసేసరికి బైక్ చోరీకి గురైంది. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

**పోలీసుల నిఘా – నిందితుల అరెస్ట్:** ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రి మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో బైక్ దొంగతనాలు ఎక్కువవడంతో, కర్నూలు జిల్లా డీఐజీ కమ్ ఇన్చార్జ్ ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. కర్నూలు ఎస్డీపీఓ (ఖూా) పర్యవేక్షణలో త్రీటౌన్ సీఐ పి. శేషయ్య, సీసీఎస్ సీఐ పూల రామకృష్ణ నేతృత్వంలోని బృందాలు నిందితుల కోసం గాలింపు చేపట్టాయి. శుక్రవారం (19.06.2026) మధ్యాహ్నం 2 గంటల సమయంలో కర్నూలు టౌన్ నంద్యాల చెక్పోస్ట్, అరుంధతి నగర్లోని టైల్స్ ఫ్యాక్టరీ వెనుక ఉన్న పొదల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను త్రీటౌన్ ఎస్ఐ ఎం. చంద్రశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు బైక్ దొంగలని తేలడంతో వారిని అరెస్ట్ చేశారు.

**ముద్దాయిల వివరాలు:** 1: ఉప్పర వీరేష్ (27), తండ్రి: యుగంధర్, వృత్తి: జేసీబీ ఆపరేటర్, గ్రామం: పోలకల్లు, సి.బెళగల్ మండలం. 2: ముక్కెర రాముడు (33), తండ్రి: ముక్కెర తిమ్మప్ప, వృత్తి: వ్యవసాయం, గ్రామం: వర్కూరు, కోడుమూరు మండలం. స్వాధీనం చేసుకున్న వాహనాలు (మొత్తం విలువ రూ. 5 లక్షలు):నిందితుల నుంచి కింది వాహనాలను రికవరీ చేశారు: రాయల్ ఎన్ఫీల్డ్ (ఖూా36జుశ2962) (త్రీటౌన్ పీఎస్ పరిధిలో దొంగిలించబడింది)

హెచ్ఎఫ్ డీలక్స్ (ఝా40ూచీ8410) పల్సర్ బైక్ (ఝా40ు0485)

టీవీఎస్ జూపిటర్ (ఝా40ఎ=2086) స్ప్లెండర్ ప్లస్ (ఝా39+=9337)

స్ప్లెండర్ ప్రో (ఝా21ఝా1866) మిగతా 5 బైక్లు ఎక్కడెక్కడ దొంగిలించారనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

**పోలీసు సిబ్బందికి అభినందనలు:** చోరీ కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐలు పి. శేషయ్య, పూల రామకృష్ణ, ఎస్ఐలు ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఎ. వెంకటేశ్వర్లు, హెచ్సీ చెంచన్న, పీసీలు పి. కృష్ణ, ఆర్. కమలే నాయక్, జి.ఎస్. ముజఫర్ రహిమాన్లను డీఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# 7734 మంది రైతు కుటుంబాలకు 5.32 కోట్ల లబ్ధి



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 19:** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. సుఖీభవ పిఎం కిసాన్ పథకం ఏడాది మొదటి విడత పంపిణీ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఏఓ తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలో 7734 రైతు కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఐదు కోట్ల 32 లక్షల రూపాయల లబ్ధి పొందుతారని ఏవో తెలిపారు. ఈ విడతలో రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఒక్కొక్క రైతుకు ఐదువేల రూపాయలు, కేంద్రం ఆటా కింద 2000 తో కలిపి మొత్తం 7000 రూపాయలు ప్రతి రైతు కుటుంబానికి జమవుతుందని తెలిపారు. ఒప్పో రైతు కుటుంబానికి కేంద్రం 6000 సాయంతో రాష్ట్ర ప్రభుత్వంఱ 14000 కలిపి ఈ ఏడాదికి 20,000 ఇస్తుందని అన్నారు. మరోవైపు విశిష్ట సంఖ్య కలిగి ఆధార్ బ్యాంకు ఖాతాలో ఎన్పీసీఐ లింకు చేసుకున్న రైతులు మాత్రమే లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. రైతులు ఫార్మర్ ఐడి కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొని తమ ఖాతాలను ఆధార్తో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని వెల్లడించారు. ఈ పథకంపై సందేహాలనువృత్తి కోసం స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది లేదా, 155251 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉన్నదని తెలిపారు. అన్నదాత సుఖీభవ బియ్యం కిసాన్ పథకం కు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న స్థానిక రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు ద్వారా తమ సమస్యలను తెలుపుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ రైతు సేవా కేంద్రంలో అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ మొదటి విడత పి ఎమ్ కిసాన్ ఉత్సవ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తామని ఏవో పవన్ కుమార్ వివరించారు.

# ఇంధనాన్ని పొదుపు చేద్దాం పర్యావరణాన్ని కాపాడదాం

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన వినియోగాన్ని తగ్గించడం లో భాగంగా ఇంధనాన్ని పొదుపు చేసి, పర్యావరణాన్ని కాపాడదాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలంలో నిర్వహిస్తున్న పిజిఆర్ ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం మరియు జొన్నగిరి గోల్డ్ మైన్స్ లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రెండు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లారు. బస్సులో ప్రయాణించిన అధికారులందరూ టికెట్ ధర చెల్లించి ప్రయాణించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది, ప్రజలు ఇంధన పొదుపు చర్యల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.. సాధ్యమైనంత వరకు వ్యక్తిగత వాహనాలను తగ్గించి, ఆర్టీసీ బస్సులు వంటి ప్రజా రవాణా వ్యవస్థలను వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. తద్వారా పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. బస్సుల్లో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, సిపీఓ భారతి, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, సమాచార శాఖ డిడి జయమ్మ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, డి పి ఓ భాస్కర్, డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్టీసీ ఆర్ ఎమ్ శ్రీనివాసులు, డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిసిహెచ్ ఎస్ డా. జఫ్రుల్లా, ఇంచార్జి డీఎంహెచ్వో డా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న. ఉదయ్ కుమార్**

**బేతంచెర్ల జూన్ 19 (నందిపత్రిక).** బేతంచర్ల లో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ముందు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న. ఉదయ్ కుమార్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి సోమశేఖర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ బేతంచెర్ల పట్టణంలో అనేక ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా, ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎల్ కేజీ నుంచి పదవ తరగతి వరకు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడంతో పాటు, పుస్తకాలు, యూనిఫాంలో పేరుతో అదనపు రుసుములు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే స్కూల్ డే,వార్షికోత్సవాలు,ప్రత్యేక కార్యక్రమాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం (ఆర్ టి ఈ ) ను,పట్టణంలో అనేక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎఐఎస్ఎఫ్ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష్ణ,మధు,శివ, ఖాదీర్,మధుశేఖర్,హమీద్,విష్ణు, సాయితేజ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కురువలపై దాడులను సహించేది లేదు ఎంపీ బస్తీపాటి నాగరాజు తీవ్ర ఖండన

**నంది పత్రిక, కల్లూరు** జిల్లాలో ఇటీవల కాలంలో కురువ కులస్థులపై వరుసగా జరుగుతున్న దాడులను కర్నూలు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) బస్తీపాటి నాగరాజు తీవ్రంగా ఖండించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కురువ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్లో జరుగుతున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన, అక్కడ నుంచే ఒక ప్రకటన ద్వారా ఈ దాడులపై తీవ్రంగా స్పందించారు.

**కాంట్రాక్టర్ రంగన్నపై దాడి హేయమైన చర్య:** కర్నూలు పట్టణంలో ప్రముఖ కాంట్రాక్టర్ రంగన్నపై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అని ఎంపీ నాగరాజు అభివర్ణించారు. సమాజంలో ఇలాంటి భౌతిక దాడులకు తావులేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరకబోమని హెచ్చరించారు.

**బాధితులకు అండగా ఉంటాం – ఎంపీ:** ప్రస్తుతం తాను అధికారిక పర్యటనలో ఉన్నందున, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు ముగిసిన వెంటనే కర్నూలుకు చేరుకుని బాధితులను నేరుగా పరామర్శిస్తానని ఎంపీ నాగరాజు తెలిపారు. బాధితులకు తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కురువ కులస్థులపై దాడులకు తెగబడిన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని, వారిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకునేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు.



# కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ కాలేజీ విద్యార్థుల ప్రతిభ





## ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కోట్ల

**నంది పత్రిక -ప్యాపిలి** ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని, వారి పట్టుదల, శ్రమ ఎందరికో ఆదర్శమని డోన్ ఎమ్మెల్యే కోట్ల కొనియాడారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో కాలేజీ కీర్తిని పెంపొందించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల అభినందన సభ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే కోట్ల ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రతిభావంతులైన విద్యార్థులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.

**సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ... ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులు పేదరికంలో ఉన్నప్పటికీ, కష్టపడే తత్వంతో కార్పొరేట్ స్థాయి ర్యాంకులను సాధించడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉంటారని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, ఉచిత విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. "నాడు-నేడు వంటి విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ కాలేజీలు కార్పొరేట్ సంస్థలకు సవాల్ విసిరేలా రూపుదిద్దుకున్నాయి. కేవలం మార్కులే కాకుండా, విద్యార్థులు పోటీ పరీక్షల్లోనూ నెగ్గేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని ఆయన పేర్కొన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేసిన విద్యార్థులతో పాటు,

వారికి నాణ్యమైన విద్యను అందించి ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని, ప్రిన్సిపాల్‌ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, విద్యార్థుల ఉన్నత చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, కాజా పీర్, సుదర్శన్, కొంగనపల్లి మధు, రామ్మోహన్, వెంకట్ రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి,పి ఆర్ఏఈ ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ,నవీన్,మధు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**కొత్తపల్లి - నంది పత్రిక :** బాల్యవివాహాలు చేయడం చట్టరిత్య నేరమని అంగన్వాడి టీచర్ హరిత, హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారం మండలంలోని శివపురం గ్రామంలోని జడ్పీహెచ్ హై స్కూల్ నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకి బాల్యవివాహాలు చేయడం నేరమని,చట్టాలపై కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు 8 9 10 తరగతిలో బాల బాలికలకు అవగాహన కల్పించమన్నారు లింగ వివక్షత లేకుండా బాలికలను చదివించాలని, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 118, పోలీస్ హెల్ప్ లైన్ 100, అవగాహన కలిగి ఉండాలన్నారు అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు బాల్య వివాహాలు జరగకుండా నివారించడానికి హెల్ప్ లైన్ నెంబర్స్ ఎంత ఉపయోగపడతాయని పిల్లలకు తెలియజేశారు ఈ కార్యక్రమానికి లక్ష్మీదేవి, నానమ్మ, ధనలక్ష్మి, మల్లేశ్వరి బాయ్, గువ్వమ్మ, రమాదేవి, అంకమ్మ, లలితమ్మ , స్కూల్ టీచర్లు శారద , మీనాక్షి.రమేష్, షాహింశ రవికుమార్, పాల్గొనడం జరిగింది.



# పరిసరాల శుభ్రతతో- సంపూర్ణ ఆరోగ్యం

### డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య



**బద్వేల్, 19: (నంది పత్రిక )** పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవడం వలన, ఆరోగ్యంగా ఉండవచ్చని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి .వెంగయ్య అన్నారు .బద్వేల్ మండలం, జోగి రెడ్డి గారి పల్లెలో ,ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఫీవర్, లార్వా, ఇంటింటి సర్వే జరిగింది జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పలు వీధులలో బ్యానర్లు చేత పట్టి, దోమలు పుట్టకూడదు, కుట్టకూడదు, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోండి, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని, నీరు నిలువ లేకుండా చేసుకోవాలన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు కావాలని, అందుకు తగ్గట్టు, మెరుగైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. 104, 108, విలేజ్ హెల్త్ క్లినిక్లు, అవసరమైన చోట మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎం దీపిక, ఆశాలు, వైద్య సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

# రైతులకు శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం





## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**నంది పత్రిక - డోన్** డోన్ నియోజకవర్గంలోని రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం డోన్ మండలంలోని కొత్తబుర్జు గ్రామ సమీపంలో ఉన్న తిప్పమ్మ కుంట, వెంగళం కుంటలను ఆయన సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, వాటికి చేపట్టాల్సిన అత్యవసర అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే విధంగా చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. "చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయి. దీనివల్ల రైతులతో పాటు గ్రామ ప్రజల తాగునీటి సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.

ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నీటి వనరులను వృద్ధి చేయడం ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు,నాగేశ్వర్ రెడ్డి, దస్తగిరి, రాజేష్, కమతం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఆర్డర్ను ధిక్కరించి, పొలం దున్నివేసిన రైతు జయన్న



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని సింగరాజు పల్లె గ్రామంలో చెన్నారాయుడు, వెంకటేశ్వర్లు గత కొన్ని ఏళ్ల ల నుంచి సాగు చేస్తున్న పంట పొలంలో అదే గ్రామానికి చెందిన నక్క జయన్న అనే వ్యక్తి శుక్రవారం రోటవేటర్ సహాయంతో దున్నివేశాడు. గత 60 ఏళ్ల నుంచి సర్వే నెంబర్ 412 సి -పొలం అనుభవంలోసాగు చేస్తున్నారు. ఇటీవల జరిగిన రీ సర్వేలో తనకు భూమి తక్కువగా ఉందని మీరు అనుభవ సాగులో ఉన్న మీ పొలమును నాకు ఇవ్వాలని జయన్న అనే వ్యక్తి వారి ఇరువురితో గొడవలకు దిగుతున్నాడు. మే నెలలో ఇద్దరి మధ్యలో ఉన్న పచ్చ గట్లను ట్రాక్టర్స్ సహాయంతో దున్నివేశాడు. రెవెన్యూ, పోలీసు కు,చిన్నరాయుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. స్థానిక తాసిల్దార్ విచారణ చేపట్టి ఇరువురి రికార్డులను పరిశీలించి గత 60 ఏళ్ల నుంచి సాగులో ఉన్నారని గేట్లను ఎవరు చెరుపకూడదని ఆర్డర్ జారీ చేశారు. పొలం గేట్లను ఎవరు జరిపిన సర్వే యాక్టి ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ ఆర్డర్ ను ధిక్కరించి నక్క జయన్న అనే వ్యక్తి శుక్రవారం ట్రాక్టర్ రోటవేటర్ తో ఇరువురి మధ్య ఉన్న 60 ఏళ్ల పచ్చ గేట్లను , నాలుగు రోజుల క్రితం మొక్కజొన్న పంటను రోటవేటర్ సహాయంతో దున్ని చదును చేశాడు . విషయం తెలుసుకున్న చెన్నారాయుడు వెంకటేశ్వర్లు స్థానిక పోలీస్ స్టేషన్ చేరుకొని ఎస్సై జయ శేఖర్ కు రాతపూర్వకంగా పంట పొలం దున్నిన జయన్న పై కేసు నమోదు చేసుకొని తన అనుభవ విస్తీర్ణంలో ఉన్న పొలమును పాత గేట్లలోని సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కలిస్తాం



## -గువ్వలకుంట్ల జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ స్పెషల్ పాఠశాలలను తనిఖీ చేసిన - డీఈఓ జనార్దన్ రెడ్డి

**కొత్తపల్లి - నంది పత్రిక :** విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను పాఠశాలతో కల్పిస్తామని జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతికి అప్ గ్రేడ్ అయినందు పాఠశాలను ఎంఈఓ నాగరాజుతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి క్లాసులు జరుగుతాయన్నారు. దీనికోసం సరిపోయే విద్యార్థులు ఉన్నారా లేదా, గదులు ఉన్నాయా, ఉపాధ్యాయులు సరిపోయే సంఖ్య ఉందా అని ఆరా తీశారు. ఒక వేల విద్యార్థులను గ్రామంలోని ఎస్సీకాలనీలో ఎంపీపీఎస్ ఎస్సీ స్పెషల్ పాఠశాలలో గాని, డీఎన్జ పాఠశాలలో గాని తరగతలు నిర్వహించుకోచ్చునా అన్న విషయాలపై పాఠశాలలను పరిశీలించారు. అదేవిధంగా ఎంపీపీఎస్ స్పెషల్ పాఠశాల నందు వసతులను, గదులను, మూత్రశాలలను, వంటగదులను పరిశీలించారు. పాఠశాలలో మనబడి నాడు నేడు ప్రోగ్రామ్ నిధులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఆ నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు గదులు అవసరమైతే జిల్లా ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకుపోయి మంజూరు అయ్యేల చూస్తామని చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలిగించ కుండా అన్ని మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. ఈ విషయాలపై పాఠశాల ఉపాధ్యాయులతో, పిల్లల తల్లిదండ్రులతో, పాఠశాలల కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించుకొని నిర్ణాయాలు తీసుకోవాలని ఎంఈఓ నాగరాజుకు సూచించారు. కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ అల్టర్నేటివ్ స్కూలింగ్ కో-ఆర్డినేటర్ ప్రసన్న కుమార్, పర్యవేక్షణాధికారి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.



# విద్యార్థులే భవిష్యత్ భారత నిర్మాణ శిల్పులు





## డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక –ప్యాపిలి** "విద్యార్థులే దేశ భవిష్యత్తుకు నిజమైన నిర్మాణ శిల్పులు" అని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న రాగనిత్య, మనీషా, లహరి, హర్షవర్ధన్ ఇతర విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కృషి, పట్టుదల ఎంతో అభినందనీయమని, వారు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వసతులు లేకపోయినా, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే అద్భుతమైన విజయాలు సాధించవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారని ఆయన పేర్కొన్నారు.

**ప్రభుత్వ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయి:** గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో మున్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాలు కప్పి, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల తల్లిదండ్రులను, వారికి నాణ్యమైన విద్యను అందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, తాసిల్దార్ భారతి, సీఐ వెంకట్రాంరెడ్డి, ఎస్సై నాగార్జున, లక్ష్మి నారాయణ యాదవ్, సుదర్శన్, కొండనపల్లె మధు, రామకృష్ణ,రాము,

శంకర్, ప్రిన్సిపాల్ మధు, మాణిక్యం శెట్టి, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,సుంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల ప్రగతిని ప్రతిబింబించే 2 రోజుల ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ




**భీమవరం: బ్యూరో చీఫ్ జూన్ 19 నంది పత్రిక** కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ శుక్రవారం భీమవరంలోని డి.ఎన్.ఆర్. కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న "ఎన్‌డీఏ ప్రభుత్వ 12 ఏళ్ల ప్రగతి" అంశంపై సమగ్ర సమాచార, ప్రచార కార్యక్రమం ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఈ రెండు రోజుల ఫోటో ప్రదర్శనను నిర్వహిస్తోంది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాల్లో ఎన్‌డీఏ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు దేశంలో చోటుచేసుకున్న మార్పులను ఈ ప్రదర్శనలో చిత్ర రూపంలో ప్రదర్శించారు. ఆయుష్మాన్ భారత్, పీఎం–కిసాన్, పీఎం ఉజ్వల యోజన, పీఎం ఆవాస్ యోజన, డిజిటల్ ఇండియా వంటి పథకాలతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఇందులో ప్రతిబింబించాయి.ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరియు విజయాలను చేరవేయడంలో సీబీసీ చేపట్టిన ఈ ప్రదర్శన అభినందనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పలు ప్రతిష్టాత్మక పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. "వికసిత భారత్ 2047" లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకొని దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఐసీఓపీ ప్రదర్శనలో సామాజిక సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, వ్యవసాయం, ఆరోగ్యం, మహిళా సాధికారత మరియు జాతీయ భద్రత వంటి రంగాల్లో గత 12 సంవత్సరాల్లో జరిగిన పరివర్తనాత్మక పాలనను ప్రదర్శిస్తున్నారు. అదేవిధంగా జాతీయ అభివృద్ధి అంశాలపై వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం మరియు క్విజ్ పోటీలను విద్యార్థుల కోసం నిర్వహించారు. విజేతలకు జూన్ 20, 2026న జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నారు.ఈ ఫోటో ప్రదర్శన ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. ప్రవేశం ఉచితం.



# ఖరీఫ్ సీజన్‌కు రైతులకు నాణ్యమైన విత్తనాలు, సబ్సిడీపై ఎరువుల పంపిణీ





### ఆత్మనిర్భరతా మిషన్ కింద కందుల విత్తనాలు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు

### ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా పారదర్శకంగా యూరియా పంపిణీ

### అంతర్ పంటలు, ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఖరీఫ్2026 సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.

శుక్రవారం తుగ్గలి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మనిర్భరతా మిషన్ కింద కందుల విత్తనాలు, సబ్సిడీ రాయితీ పథకం కింద వేరుశనగ విత్తనాలు, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తుగ్గలి మండలంలో రైతుల అవసరాలకు అనుగుణంగా 244.8 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏపీ ఏఐఎంఎస్ పోర్టల్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయడంతో పాటు అనంతరం ఈ–పాస్ యంత్రంలో వివరాలను నమోదు చేయడం ద్వారా పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామని చెప్పారు. యూరియా బస్తా అసలు ధర రూ.1,457 కాగా, ప్రభుత్వం రూ.1,190 సబ్సిడీ అందిస్తున్నందున రైతులకు కేవలం రూ.266.50కే యూరియా అందుబాటులోకి వస్తోందని వివరించారు. ఆత్మనిర్భరతా మిషన్ కింద మండలంలో 8.8 క్వింటాళ్ల కందుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతర్ పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఒక ప్యాకెట్ కందుల విత్తనాలను ఉచితంగా అందజేస్తోందని పేర్కొన్నారు. అలాగే మండలంలో 1,752 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. క్వింటా వేరుశనగ విత్తనాల ధర రూ.10,200 ఉండగా, ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ కింద రూ.4,080 భరిస్తోందని, రైతులు తమ వాటాగా కేవలం రూ.6,120 చెల్లిస్తే సరిపోతుందని వెల్లడించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు అంతర్ పంటలను ప్రోత్సహించాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ప్రకృతిని పరిరక్షించుకుంటూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, ధృవీకరించిన విత్తనాలు, సబ్సిడీ ఎరువులను వినియోగించి ఖరీఫ్ సీజన్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతు కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, యూరియా ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా గ్రామ స్థాయి నుంచి వ్యవసాయ శాఖ అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు

రైతులు ప్రభుత్వ సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.అనంతరం రైతులకు కందులు, వేరుశనగ విత్తనాలు, యూరియా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రైతులు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం, రెవెన్యూ పరిపాలనలో పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండల కేంద్రంలో 2 వ పర్యటన లో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ఆయా శాఖల అధికారులకు అందచేస్తూ, అర్జీలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీలు, పురోగతిలో ఉన్న అర్జీల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచామని, అర్జీదారులు తమ దరఖాస్తుల స్థితిని సులభంగా తెలుసుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అప్పటికప్పుడు పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, కొంత సమయం అవసరమయ్యే సమస్యల విషయంలో వాటి పరిష్కార గడువును ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటా సర్వేకు ప్రజా సహకారం

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 19:** ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటా నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు సహకరించాలని తాసిల్దార్ పద్మావతి చేశారు. శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూరులో బిఎల్వోలు నిర్వహిస్తున్న సర్వే ను తాసిల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పద్మావతమ్మ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక హోటలు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన పౌరులు తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, కొత్తగా ఓటరు నమోదు చేసుకోవడం పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాలతో సవరణలు చేయించు కోవాలని సూచించారు. మరణించినా లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్ల తొలిగింపు కోసం సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని కోరారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో అవసరమని అన్నారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటర్ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ పద్మావతమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం






## ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 19, నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా పెదఅమిరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించిన విజయోత్సవ సభలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకుందని అన్నారు. ఆక్వా రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆక్వా రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని తెలిపారు. రైతుల అభివృద్ధి, ఆక్వా పరిశ్రమ విస్తరణ కోసం అవసరమైన సౌకర్యాలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. అలాగే పారిశ్రామిక రంగ అభివృద్ధికి దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, తద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

రాష్ట్రంలో 67 లక్షల మందికి పైగా పింఛనుదారులకు ఏటా సుమారు రూ.33 వేల కోట్ల వ్యయంతో పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు పెండింగ్‌లో ఉన్న ఏప్రిల్, మే నెలల పింఛన్లను కూడా పంపిణీ చేశామని చెప్పారు. "తల్లికి వందనం" పథకం కింద రూ.10 వేల కోట్లకు పైగా నిధులను అర్హులైన తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. "పల్లె పండుగ" కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సిమెంట్ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లో-వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి సుమారు 7 వేల సబ్‌స్టేషన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, పీఎం సూర్య ఘర్ పథకం కింద ఆరు లక్షల విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఈ పథకం అమలుకు రూ.257 కోట్లకు పైగా వ్యయం చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇరిగేషన్ క్యాలెండర్ లో చేర్చి గోదావరి డెల్టా ప్రాంతంలో 36 ప్రధాన ప్రాజెక్టులను రాబోయే మూడు సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. గోదావరి జిల్లాల్లో ప్రధాన జీవనాధారమైన ఆక్వా రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేద ప్రజలకు అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందిస్తూ సామాజిక భద్రతను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఆక్వా రంగాన్ని, రైతులను చాలా నష్టపరిచి ఈనాడు తామేదో చేసేసామని అబద్ధపు మాటలు వల్లి వేయడం గత ప్రభుత్వానికే చెల్లింది అన్నారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ పేరిట ఆక్వా రైతులను తీరని దెబ్బ తీశారన్నారు. దానికి నేను కూడా బాధితుడునేనని ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో ఆదాయ వనరులను



పెంచేందుకు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి సుందరీకరణ చేపడితే పర్యాటకుల సంఖ్య పెరిగి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కొత్త పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆకర్షించే విధంగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో విశేష ఫలితాలను సాధించాయని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక, వైద్యారోగ్య, విద్య, పరిశ్రమలు, రవాణా తదితర రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతులకు పంట రుణాలు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహించామని తెలిపారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, నర్సాపురం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, భీమవరం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, రాష్ట్ర మైనారిటీస్ సెల్ అడ్వైజర్ ఎండి.షరీఫ్, మాజీ రాజ్యసభ సభ్యులు తోట సీతారామ లక్ష్మి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల కూటమి నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..





## బిగ్‌బాస్ ఫేమ్ సింగర్ బోలే షావలిని కలిసిన ఆల్ ఇండియా కళారంగం జిల్లా అధ్యక్షుడు సింహరాయలు



**పోరుమామిళ్ల, జూన్19: (నంది పత్రిక)** ఆల్ ఇండియా కళారంగం కడప జిల్లా అధ్యక్షులు శ్రీ నారిపోగు సింహరాయలు గారు, ను హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడప జిల్లాలో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గాయకులు, కళాకారుల పరిస్థితులను సింహరాయలు గారు బోలే షావలి దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై సవివరంగా చర్చించి, భవిష్యత్తులో వారికి సహకారం అందించే మార్గాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. రాయలసీమ ప్రాంతంలో కూడా అనేకమంది ప్రతిభావంతులైన కళాకారులు ఉన్నారని, వారందరికీ అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించేందుకు ఆల్ ఇండియా కళారంగం ఎల్లప్పుడూ ముందుంటుందని సింహరాయలు గారు తెలిపారు. కళాకారుల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

## కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి.

### మండల వ్యవసాయ అధికారి పి. షేక్ షావలి



**నందికొట్కూరు, జూన్ 20(నంది పత్రిక )** మండలంలోని అర్హులైన కౌలు రైతులందరూ క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డు పొందేందుకు సమీప రైతు సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి షేక్ షావలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలు, వ్యవసాయ రుణాలు, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ,అన్నదాత సుఖీభవ, ఎరువులు ,తదితర సౌకర్యాలు పొందేందుకు సీసీఆర్‌సీ కార్డు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సాగు చేస్తున్న భూమికి సంబంధించిన వివరాలు, ఆధార్ కార్డు మరియు ఇతర అవసరమైన పత్రాలతో రైతు సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భూయజమానులు మరియు కౌలు రైతులు పరస్పర సహకారంతో సీసీఆర్‌సీ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా దరఖాస్తులు సమర్పిస్తే సంబంధిత ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని అర్హులైన కౌలు రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే రైతు సేవా కేంద్రాలలో సీసీఆర్‌సీ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కౌలు రైతులను కోరారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

### ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో అతికించాలి.

### సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు




**నందికొట్కూరు జూన్ 19( నందిపత్రిక)** ప్రైవేటు స్కూల్లో ఫీజులతో కూడిన నోటీసు బోర్డు అతికించాలని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ,పుస్తకాల విక్రయాల్లో జరుగుతున్న అక్రమాలపై సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం నందికొట్కూరులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీతో పటేల్ సెంటర్ మీదుగా నందికొట్కూరు మండల విద్యాధికారి కార్యాలయం దగ్గరకు చేరుకొని కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్‌ను కూడా అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. విద్య హక్కుగా ఉండాలని అయితే విద్య వ్యాపారంగా మారకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలల్లో ఫీజుల వివరాలను ప్రైవేటు స్కూల్లో డిస్ప్లేబోర్డులపై ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ చాలా పాఠశాలలు వాటిని అమలు చేయడం లేదన్నారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల డిస్ప్లేబోర్డులు లేకపోవడం వల్ల తల్లిదండ్రులకు సరైన సమాచారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేట్ పాఠశాలల ఆవరణలోనే పుస్తకాల విక్రయాలు నిర్వహిస్తూ అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎం.ఈ.వో రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎం.ఈ.వో మాట్లాడుతూ ఫీజుల జీవో కాపీ తమ కార్యాలయానికి ఇంకా అందలేదని,కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మాత్రమే ఫీజుల వివరాలు సమర్పించాయని తెలిపారు. మిగిలిన పాఠశాలల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి కాటేపోగు.స్వామన్న,జూపాడు బంగ్లా మండలం నాయకలు టి.నరసింహులు,వి.ఏసన్న,లింగాల.శ్రీనివాసులు,వడ్డే.శ్రీరాములు,మాభాష ఐసా నాయకుడు జిల్లా మహిళా నాయకురాలు ఎస్. బి.బి,మాణికుమారి కార్యకర్తలు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత





## కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరంలో రహదారులు, డ్రైనేజీ కాలువలు పూర్తిగా అధ్వానంగా ఉన్న ప్రాంతాల్లో అత్యవసర పనులను చేపట్టేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం ఆయన బుధవారపేట, హరిజనవాడ, హబీబ్ ముబారక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం గణేష్ నగర్, మదర్ ల్యాండ్, రాంప్రియ నగర్, ధనలక్ష్మి నగర్, మారుతి మెగా సిటీ ప్రాంతాల్లో పర్యటించారు. సమస్యాత్మకంగా మారిన రహదారులు, డ్రైనేజీ కాలువలను సందర్శించి పరిష్కార మార్గాలకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మురుగు నీరు పూర్తిగా ప్రవహించని డ్రైనేజీ కాలువలు, వాహనాలు వెళ్లలేని రహదారులకు వెంటనే డబ్ల్యూబీఎం రహదారులు నిర్మించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా సమస్యాత్మక అంశాలు ఉన్నప్పుడు అందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించి, అంతవరకు తాత్కాలిక నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, సానిటేషన్ సూపర్వైజర్ రమేష్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, డీఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దివాకర్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడు నుండి ఆళ్లగడ్డకు భారీగా తరలి వెళ్లిన టిడిపి నేతలు



**శిరివెళ్ల:- (నంది పత్రిక)** సిరివెళ్ల మండలపరిధిలోని కోటపాడు గ్రామంలో నుండి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆళ్లగడ్డకు తరలి వెళ్లారు. ఎమ్మెల్యేగా రెండు సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న అఖిలప్రియ గారి పిలుపుమేరకు ఆళ్లగడ్డ పట్టణంలో జరుగుతున్నటువంటి సమావేశానికి తరలి వెళుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారు రెండు సంవత్సరాల సుపరిపాలనను దిగ్విజయంగా పూర్తిచేసుకొని అతి తక్కువ సమయంలోనే అభివృద్ధి సంక్షేమంతో ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల హృదయాలలో చెరగని కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు చింతకుంట్ల భూసిరెడ్డి స్పష్టం చేశారు.

# యోగాతో ఒత్తిడికి దూరం.. ఆరోగ్యానికి దగ్గర







## యోగ నిత్య ఆరోగ్య ప్రక్రియ.. దైనందిన జీవితంలో యోగాను అభ్యాసనంగా అలవర్చుకోవాలి రాష్ట్ర స్థాయి థీమ్ ఆధారిత యోగా ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్, జూన్ 19, నంది పత్రిక**అంతర్జాతీయ యోగా దినోత్సవం2026 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర2026" కార్యక్రమంలో భాగంగా భీమవరం ఎస్ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి థీమ్ ఆధారిత యోగా ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాధాన్యంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యోగ అనేది భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన గొప్ప వరమని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుంచే మన పూర్వీకులు యోగ సాధన, ఆసనాల ప్రాముఖ్యతను గుర్తించి ప్రజలకు తెలియజేశారని అన్నారు. ప్రతి రోగానికి ఒక ఆసనం సంజీవినిలా పనిచేస్తుందని, ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా శరీరంలో అద్భుతమైన మార్పులు చోటుచేసుకుంటాయని చెప్పారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో మానసిక ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యోగ సాధన ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ముఖ్యంగా యువత యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగ సాధన వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఆరోగ్యం ఎల్లప్పుడూ స్థిరంగా ఉండాలంటే ప్రతినిత్యం యోగాభ్యాసం తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ సూచించారు. యోగ సాధన ద్వారా దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను అధిగమించవచ్చని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం "యోగాంధ్ర2026" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహిస్తోందని వివరించారు. యోగాపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు జూన్ 7 నుండి 21 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్‌లో ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో యోగా శిక్షణ శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ



మహత్తర కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించబడిందని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని అన్నారు. రాష్ట్ర స్థాయి థీమ్ ఆధారిత యోగా ప్రదర్శనలో విద్యార్థులు, యువత, యోగా సాధకులు వివిధ యోగాసనాలను సమన్వయంతో ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. యోగా అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా కబడ్డీ ఆడారు. అనంతరం కరాటే, ఆర్చరీలో పాల్గొని విల్లుతో బాణాలను సంధించారు. వారి క్రీడా స్ఫూర్తి యువతలో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి నిశాంత్ వర్మ, కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ రాజు, జిల్లా క్రీడల అధికారి మోహన్ దాస్, యోగా జిల్లా నోడల్ అధికారి ఎ.వెంకట అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, యోగా సాధకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు శుభవార్త.. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 4వ విడత నిధుల విడుదల కార్యక్రమం

### వెలుగోడులో నేడు కార్యక్రమం.. రైతులు, ఎన్డీయే శ్రేణులు హాజరు కావాలి: క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్





**వెలుగోడు, జూన్ 19 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు అన్నదాతలకు ప్రభుత్వం అందజేస్తున్న "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం 4వ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఖలీల్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం (20-06-2026) మధ్యాహ్నం 2 గంటలకు వెలుగోడు పట్టణంలోని బంగ్లా వద్ద గల ఆర్బీకే భవనంలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వెలుగోడు మండల, పట్టణ ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు తప్పక పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా ఉదయం యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ప్రజలతో మమేకం కావాలని సూచించారు.

## సబ్ జైలు ను ఆకస్మిత తనిఖీ చేసిన జడ్జి లీలా వెంకట శేషాద్రి.



**నందికొట్కూరు జూన్ 19( నంది పత్రిక)** నందికొట్కూరు పట్టణంలోనే సబ్ జైలు ను శుక్రవారం న్యాయ సేవాధికార సంస్థల సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి లీల వెంకట శేషాద్రి నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి శోభ రాణి, జూనియర్ సివిల్ జడ్జి దివ్య లతో కలిసి ఆకస్మిక తనిఖి చేపట్టారు. సబ్ జైల్ పరిసరాలను పరిశీలించిన అనంతరం కారాగారంలో ఉన్న ముద్దాయిలతో న్యాయ విజ్ఞాన సదస్సు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవలు మరియు వాటి విలువలను తెలియజేస్తూ ఉచిత న్యాయ సేవల పై ఆయన ముద్దాయిలకు వివరించారు. ఆర్థిక స్థోమత లేని ముద్దాయిలకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని వారికి భరోసా కల్పించారు. 70 సంవత్సరాలు పైబడి ఉన్న ముద్దాయిలపై ఆరా తీశారు. వారి యొక్క ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని అందుతున్న వైద్య సేవాలపై ఆరా తీశారు. భోజన వసతులు వైద్య సదుపాయాలు ముద్దాయి లకు క్రమం తప్పకుండా అందించాలని జెల్ సూపర్డెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు ఇంచార్జ్ ఏ శ్రీనివాసులు, ప్యానల్ న్యాయవాదులు ఎస్ మద్దయ్య, టీ నాగమద్దిలేటి, లీగల్ ఎయిడ్స్ డిఫెన్స్ సిస్టం ప్యానెల్ న్యాయవాది శివ రామచంద్రరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటి స్వామి దేవ స్థానం నందు తల నీలాల వేలం పాట వాయిదా.



**బేతంచెర్ల జూన్ 19 ( నందిపత్రిక ).** శ్రీ మద్దులేటి స్వామి దేవస్థానం హక్కు భుక్త మైన తల నీలాలు ప్రోగు చేసుకొను హక్కు, ఒక సంవత్సరమునకు లైసన్సు మంజూరు చేయు నిమిత్తము తేది 19/6/2026 శుక్రవారం ఈ టెండర్, సీల్డ్ టెండర్ & బహిరంగ వేలము నిర్వహించ బడినది. ఈ టెండర్స్ & సీల్డ్ టెండర్ నందు ఎవ్వరు కూడా పాల్గొనలేదు. సదరు టెండర్ ను చాగలమర్రి మండలం గడిగనూరు గ్రామానికి చెందిన దేవా కోటపాడు ఎం /ఎస్ కె ఎంటర్ ప్రైజర్స్ వారు 2 కోట్ల అరభై లక్షల నూట పద హారు రూపాయలు చెల్లించ గలమని దేవాదాయ శాఖ కమిషనర్ వారికి అర్జీ సమర్పించారు. అందు వలన బహిరంగ వేలము నందు దేవస్థానం వారి పాట 2 కోట్ల 61లక్షల రూపాయల నుండి ప్రారంభించగా, డిపాజిట్ దారులు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో, తల నీలాల టెండర్ వాయిదా వేయడమైనది. ఈ టెండర్ వేలంలో వేలం పాట నందు కె ఎంటర్ ప్రైజర్స్ వారు పాల్గొనక పోవడం గమనార్హం. గత సంవత్సరం బహిరంగ వేలం పాట ఒక కోటి ఎనభై లక్షల నలభై వేలు రూపాయలు గా ఉన్నది. వాయిదా వేసిన పాట వచ్చే సోమవారం అనగా 29/6/2026 తేది ఉదయం 11 గంటలకు తిరిగి వేలం పాట నిర్వహించ బడును. అదే విధంగా ఈ- ప్రొసీర్మెంట్ మరియు సీల్డ్ టెండర్స్ కూడా ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొన వచ్చునని, ఉపకమీషనర్ & శ్రీ మద్దులేటి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు శుక్రవారం నాడు ప్రకటన ద్వారా తెలియ జేశారు.

## మొహారం పండుగ ప్రశాంతంగా జరుపుకోండి.. రూరల్ సీఐ బివి రమణ



**చాగలమర్రి జూన్ 19 నంది పత్రిక** కులాలకు, మతాలకు అతీతంగా జరుపుకునే మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ రూరల్ సీఐ రమణ పండుగ కమిటీ నిర్వాహకులను కోరారు. శుక్రవారం సీఐ చాగలమర్రి పోలీస్ స్టేషన్ లో పలు కేసులను ఎస్సై రాజారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మొహరం పండుగ సందర్భంగా చాగలమర్రి లో జరుపుకుంటున్న ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పండుగ కమిటీ సభ్యులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగలమర్రి మతసామరస్యానికి ప్రతీక అని హిందువులు, ముస్లింలు ఎంతో ఐకమత్యంగా పండుగలు జరుపుకోవడం పురాతన కాలం నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు. లాల్ స్వామిని, ఊరేగింపుగా ఎత్తుకొని పోయేటప్పుడు అల్లర్లకు పాల్పడకూడదని హెచ్చరించారు. అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈయన వెంట ఎస్ ఐ రాజారెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను మూసివేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

స్థానిక నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో చాలా చోట్ల ప్రభుత్వ అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లాగా పుట్టుకస్తున్న ప్రైవేట్ పాఠశాలలు జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నారు.

## రీ-నీట్ (యూజీ)-2026 పరీక్షలకు కర్నూలు కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో రీ-నీట్ (యూజీ)-2026 పరీక్షను ఈ నెల 21వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పరీక్షా కేంద్రాల్లో పెన్ అండ్ పేపర్ విధానంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి తెలిపారు. కర్నూలు నగరంలో మొత్తం 16 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించబడనున్న నేపథ్యంలో, పరీక్షార్థులు మరియు వారి తల్లిదండ్రులకు అవసరమైన సమాచారం, సహాయం అందించేందుకు కర్నూలు కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ (కంట్రోల్ రూమ్) ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ హెల్ప్‌డెస్క్ 20-06-2026 మరియు 21-06-2026 తేదీలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పనిచేయనుందని కలెక్టర్ తెలియజేశారు. హెల్ప్‌డెస్క్ ల్యాండ్‌లైన్ నంబర్ 08518-277305 అని వెల్లడించారు. రీ-నీట్ (యూజీ)-2026 పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు, సమాచారం అవసరమైనా పరీక్షార్థులు, వారి తల్లిదండ్రులు హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి సేవలు పొందవచ్చని కలెక్టర్ సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 19:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇరువురు భార్యాభర్తలు గాయాలకు గురై ఆస్పత్రి పాలయ్యారు. అందిన సమాచారం మేరకు కడమల కాల్వ గ్రామానికి చెందిన మంగలి పుల్లయ్య అతని భార్య రామ లచ్చమ్మ ద్విచక్ర వాహనంపై గ్రామం నుండి వెంగళ్లెడ్డిపేట మీదుగా దైవదర్శనానికి వెళ్తూ ఉన్నారు. అదే సమయంలో బి కోడూరు చెరువు నుండి ట్రాక్టర్ల ద్వారా మట్టిని పొలాలకు త్రవ్వే పనులకు పూనుకున్నారు. ట్రాక్టర్ మట్టిని అన్లోడ్ చేసి వస్తు ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న దంపతులను ఢీకొన్నట్లుగా తెలుస్తోంది. దీంతో రామలక్ష్మమ్మ తలకు రక్త గాయాలు కాగా, భర్త పుల్లయ్యకు, భుజాలపై నడుముపై మూగ దెబ్బలు తగిలాయని తెలుస్తోంది. ఈ సమాచారం తెలిసిన వెంటనే మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు రాగాల వెంకటరమణ కడమల కాలవ గ్రామం నుండి బి కోడూరుకు చేరుకొని బాధితులను ఇద్దరినీ తన వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. ఇం దుకు కారణమైన, డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. ప్రస్తుతం దంపతులు ఇరువురు కోరుకుంటున్నారని కడమ కాల్వ గ్రామస్తులు పేర్కొన్నారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# “వన్ మంత్ ఫోర్ విజిట్” కార్యక్రమంలో భాగంగా
# ఆత్మకూరులో ప్రత్యేక గ్రీవెన్స్ వేదిక





**అర్జీలపై క్షేత్రస్థాయి పరిశీలనతో నెల రోజుల్లో పరిష్కారం లక్ష్యం**

**ప్రతి సమస్యపై అధికారుల వ్యక్తిగత బాధ్యత, ప్రజలకు నేరుగా సమాచారం అందజేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**ఆత్మకూరు/నంద్యాల, జూన్ 19(నంది పత్రిక):–** ప్రజల నుంచి అందిన వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. “వన్ మంత్ ఫోర్ విజిట్” కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని ఎం.ఎం. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాలతో పాటు, ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ వరుసగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసిన ఈ విధానాన్ని ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను నేరుగా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన వారికి రశీదులు అందజేసి, వచ్చే బుధవారం లోపు ఆయా గ్రామాల్లో అధికారుల బృందాలు పర్యటించి సమస్యలను పరిశీలిస్తాయని తెలిపారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ అంశాలు, భూమి వివాదాలు సహా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యల స్వభావాన్ని బట్టి మండల, నియోజకవర్గ, జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కార చర్యలు చేపడతామని, రాష్ట్ర స్థాయికి పంపాల్సిన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కారం సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అవసరమైన చోట వ్యక్తిగతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై నిరంతర సమీక్ష ఉంటుందని, పూర్తి చేసిన పనులు, ఆర్థిక అనుమతులు పొందిన అంశాలు, ఆర్థికేతర సమస్యల పరిష్కార వివరాలను క్రమం తప్పకుండా నివేదించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. త్వరలో అధికారులకు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించి కార్యాచరణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన గ్రీవెన్స్ వ్యవస్థను ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందన్నారు. నెలలో వచ్చే నాలుగు వారాల్లో ఒక్కో మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా క్రమపద్ధతిలో తమ సమస్యలను అధికారులకు వివరించి, ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

**ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు**

1)ఆత్మకూరు మండలానికి చెందిన షేక్ రిజ్వాన తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రస్తుతం తన అత్తగారి హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్‌లో తన భర్త హుస్సేన్ పేరు లేకపోవడంతో, ఆయన పేరును కూడా అదే హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్‌లో చేర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

2)ఆత్మకూరు పట్టణానికి చెందిన సి. ఆది నారాయణమ్మ, సర్వే నంబర్ 971లో ఉన్న తన 3 ఎకరాల భూమిని బాలస్వామి అనే వ్యక్తి ఆక్రమించి సాగు చేస్తున్నాడని ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. 3)ఆత్మకూరు పట్టణంలోని ఇందిరా గాంధీ నగర్‌కు చెందిన కె. రూపవతి, తాను గతంలో మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో పనిచేసినప్పటికీ ప్రస్తుతం ఉద్యోగం మానేశానని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ రికార్డుల్లో తాను టీజీటీ హిందీ ఉపాధ్యాయురాలిగా, ప్రభుత్వ ఉద్యోగిగా

నమోదై ఉండటంతో “తల్లికి వందనం” పథకం ప్రయోజనం అందడం లేదని పేర్కొన్నారు. అందువల్ల తన పేరును ప్రభుత్వ ఉద్యోగుల జాబితా నుంచి తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# జూన్ 21న నిర్వహించే నీట్ పునఃపరీక్షకు పటిష్ట ఏర్పాట్లు






**జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాల్లో 1,521 మంది విద్యార్థుల హాజరు**

**నీట్ అభ్యర్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం**

**సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు**

**మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జూన్ 19(నంది పత్రిక):–** ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ (నీట్ ) పునఃపరీక్షను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నీట్ పునఃపరీక్ష ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన నీట్ పునఃపరీక్షను జిల్లాలోని ఐదు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పీఎస్సీ డిగ్రీ కళాశాల, కేవీఎస్సీ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఈ ఐదు కేంద్రాల్లో మొత్తం 1,521 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 432 మంది విద్యార్థులు, 1,089 మంది విద్యార్థినులు ఉండగా, 10 మంది దివ్యాంగ అభ్యర్థులు కూడా పరీక్ష రాయనున్నారని పేర్కొన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5.15 గంటలకు ముగుస్తుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక సడలింపులతో సాయంత్రం 6.20 గంటల వరకు సమయం కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అడ్మిట్ కార్డు మాత్రమే తీసుకురావాలని సూచించారు. కష్టపడి సిద్ధమైన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, స్నాక్స్, నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. నీట్ పరీక్షకు సంబంధించిన తప్పుడు ప్రచారాలు, వదంతులు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వాటిని నమ్మవద్దని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. పరీక్షా కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రుల కోసం చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే విద్యార్థులు సులభంగా పరీక్షా కేంద్రాలను గుర్తించేందుకు అన్ని కేంద్రాల వద్ద దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని తెలిపారు. నిర్దేశిత గుర్తింపు పత్రాలు లేని అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రామునాయక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్, కలెక్టరేట్ ఏఓ సుభాకర్, డీఈఓ జనార్ధన్ రెడ్డి, డీఎంహెచ్ఓ వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీట్ కోఆర్డినేటర్ టి. వెంకటేశ్వర్లు, వివిధ పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి ఆలయాల్లో చోరీ చేసిన నిందితుడి రిమాండ్

నిజామాబాద్ జిల్లా పరిధి కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప, సాయిబాబా ఆలయాల్లో ఈనెల 17న అర్ధరాత్రి ఆలయంలో రెండు హుండీలను చోరీ చేసిన నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. కోటగిరి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంప్ లో పోలీసులు శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై రాజు వస్తుండగా పోలీసులు అతడిని అనుమానించారని తెలిపారు. కాగా రాజు పరిగెత్తడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంబడించి పట్టుకొని విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. దీంతో ఇటీవల కోటగిరి శ్రీ అయ్యప్ప సాయిబాబా దేవాలయంలో రెండు హుండీ లను తామే చోరీ చేశామని రాజు అంగీకరించాడని ఏసీపీ తెలిపారు. మరో నిందితుడు ఏడుకొండలు ఫరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. బోధన్ మండలం బిల్లాల్ గ్రామానికి చెందిన రాజు, గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన ఏడుకొండలు ఇతను ప్రస్తుతం బీర్కూరు మండలం మల్లాపూర్ నివాసిగా ఉంటున్నాడని వెల్లడించారు. ఈ ఆలయాల్లోని రెండు హుండీ లను చోరీ చేసి, అందులోని రూ.62వేలు తీసుకుని ఇద్దరు సమానంగా తీసుకున్నట్లు రాజు అంగీకరించాడని, ప్రస్తుతం అతడి వద్ద నుండి రూ.21.660, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రాజు, ఏడుకొండలు వీరిద్దరిపై గతంలో బోధన్, డిచ్ పల్లి, కోటగిరిలలో చోరీ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. మరో నిందితుడు ఏడుకొండలు ను కూడా త్వరలో పట్టుకుంటామని ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. అరెస్టు చేసిన రాజును రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఆలయంలో చోరీకి పాల్పడిన నిందితుడిని చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ బస్వంతరావు, కానిస్టేబుల్ యాదగిరిని ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు.

## ఖాజీపేట చరిత్రకారులు షేక్ ఇంతియాజుద్దీన్ కలిసిన ఖాజీపేట నూతన తహసిల్దార్ ఎం క్రాంతి కుమార్



**వైయస్సార్ కడప జిల్లా ఖాజీపేట జూన్ 19 నంది పత్రిక ప్రతినిధి** షేక్ ఇంతియాజుద్దీన్ కలవడం జరిగింది. ఇంతియాజుద్దీన్ రచించిన ఖాజీపేట చరిత్ర పుస్తకము గురించి అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట చరిత్ర పుస్తక పిడిఎఫ్ జిరాక్స్ పేపర్లను పరిశీలించడం జరిగింది. ఖాజీపేట చరిత్ర పుస్తకము ఆవిష్కరణ రోజు ఒక పండగలాగా నిర్వహిస్తామని చెప్పినారు. అలాగే హిందూపురం నగరానికి చెందిన ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కల్లూరు ముహమ్మద్ ఉమర్ ఫరూక్ ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ భారతదేశ నిర్మాణంలో ముస్లిం దేశ భక్తుల పాత్ర చరిత్ర పుస్తకము ను తహసిల్దార్ ఎం.క్రాంతి కుమార్ కి ఖాజీపేట సూక్ష్మ నిర్మాణాల కళాకారులు, కవి షేక్ హాజీ గౌస్ అందించినారు.

# రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్మరణం

**కర్నూలు ఫ్లైఓవర్ పై ముందరి వాహనాన్ని ఢీకొట్టిన ఐచర్ కంటైనర్**





**నంది పత్రిక, క్రైమ్** కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తా ఫ్లైఓవర్ బ్రిడ్జిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడ ఇబ్రహీంపట్నం, రింగ్ సెంటర్, గాంధీ బొమ్మ వీధి, ఆంజనేయ నగర్ (ఇంటి నంబర్: 13-66) కు చెందిన సత్యనారాయణ ఓ జి రెడ్డి (62) వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన ఖూ5ెూూ-3384 నంబర్ గల ఐచర్ కంటైనర్ వాహనంలో బెంగళూరు నుండి హైదరాబాద్ వైపు ఎన్‌హెచ్-44 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నాడు.

**క్యాబిన్‌లో ఇరుక్కుపోయి...** తెల్లవారుజామున సుమారు 6:00 గంటల ప్రాంతంలో కర్నూలు టౌన్ పరిధిలోని బళ్లారి చౌరస్తా ఫ్లైఓవర్ బ్రిడ్జిపై డి-మార్ట్ (ఱ-ఛ్మీతీ) స్టోర్‌కు ఎదురుగా వెళు ుండగా, వాహనం అతివేగంగా ఉండటం వల్ల ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని గమనించలేదు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వెళ్ళి ఆ వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాద తీవ్రతకు ఐచర్ కంటైనర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. డ్రైవర్ సత్యనారాయణ ఎడమ మోకాలికి బలమైన రక్తగాయమై, తల నుదుటిపై వాపుతో తీవ్ర అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి క్యాబిన్ లోపలే ఇరుక్కుపోయాడు.

**ఆసుపత్రికి తరలింపు – వైద్యుల ధృవీకరణ** సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని, క్షతగాత్రుడిని క్యాబిన్ నుండి బయటకు తీసి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ు) కి తరలించారు. అయితే, క్యాజువాలిటీ వార్డులో పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పోలీసుల పనితీరు అమోఘం..
# పండుగ కమిటీ నిర్వాహకులు




**చాగలమర్రి జూన్ 19 నంది పత్రిక** చాగలమర్రి మండలంలో పోలీసుల పనితీరు అమోఘమని మొహరం పండుగ కమిటీ అధ్యక్షులు ముల్ల షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ముల్లా ఇబ్రహీం, కార్యదర్శి ముల్లా రఫీ, కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ రూరల్ సీఐ బీవీ రమణ చాగలమర్రికి వచ్చిన సందర్భంగా సన్మానించారు. మొహరం పండుగ సందర్భంగా ప్రశాంతంగా జరుపుకునేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి సహకరించాలని సీఐ రమణయ్య, ఎస్సై రాజారెడ్డిని కోరారు. సన్మాన కార్యక్రమంలో మొహరం పండుగ కమిటీ సభ్యులు అన్వర్, ముళ్ళ షఫీ, జిలాన్, షాకీర్, ముల్లా ఖాజా రసూల్, ముళ్ళ అన్వర్ భాష తదితరులు ఉన్నారు.

## కొంపల్లిలో రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు కొంపల్లి డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. రాహుల్ గాంధీ దేశానికి చేస్తున్న సేవలను, ఆయన పోరాట పటిమను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు జెమ్మి దేవేందర్, అన్నారం గోపాల్ రెడ్డి, బైరి ప్రశాంత్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

### ప్రజల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచండి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



**నంద్యాల బ్యూరో, జూన్ 19(నంది పత్రిక):–** జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న "యోగాంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం యోగాంధ్ర, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 21న జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్న "యోగాంధ్ర" కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించి యాప్ లో నమోదు చేసిన అన్ని యోగా వేదికల వద్ద సమర్థవంతమైన ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిజమైన స్ఫూర్తితో నిర్వహించాలన్నారు. మొక్కుబడి రీతిలో కేవలం లక్ష్య సాధన కోసమే కాకుండా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రజల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను నిర్ణీత సమయానికి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి పౌరుల నమోదు, వేదికల నమోదు, ట్రైనర్ల మ్యాపింగ్ వంటి ప్రక్రియలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం నమోదైన పౌరులకు యోగా శిక్షణ అందించి, శిక్షణ పొందిన వారి హాజరు వివరాలను యాప్‌లో నమోదు చేయడం అత్యంత ముఖ్యమైన అంశమని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది పాల్గొనేవారు, 4,600 యోగా వేదికలు నమోదు చేయబడినట్లు వెల్లడించారు. ప్రతి వేదిక జియో ట్యాగింగ్ చేయబడిందని, ఆయా వేదికల వద్దే యోగా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం హాజరు, ఫోటోలు, ఇతర వివరాలను వేగంగా అప్‌లోడ్ చేసేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లను జెసి ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యా శాఖల సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారి సౌలభ్యానికి అనుగుణంగా సమయాలను సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామం, సచివాలయ స్థాయిలో యోగా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

# ఇంధన పొదుపుకు అధికారుల వినూత్న అడుగు

### వ్యక్తిగత వాహనాలకు బదులు బస్సుల్లో ప్రయాణించిన జిల్లా యంత్రాంగం

### "వన్ మంత్ - ఫోర్ విజిట్"లో ఆదర్శంగా నిలిచిన నంద్యాల అధికారులు



**నంద్యాల బ్యూరో, జూన్ 19(నంది పత్రిక):–** ఇంధన పొదుపు కేవలం నినాదంగా కాకుండా ఆచరణలో కూడా సాధ్యమేనని నంద్యాల జిల్లా అధికారులు నిరూపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం వ్యక్తిగత వాహనాలను పక్కనపెట్టి, సమిష్టిగా బస్సుల్లో ప్రయాణిస్తూ ప్రజలకు ఆదర్శవంతమైన సందేశాన్ని అందించింది. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి హాజరయ్యేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ప్రాంగణం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంధన పొదుపు ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజలకు సందేశం ఇచ్చే ముందు అధికారులు స్వయంగా ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా బస్సుల్లో సమిష్టిగా ప్రయాణించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని చెప్పారు. "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమం ప్రతి పర్యటనలో ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమావేశాలు, అధికారిక పర్యటనల సందర్భాల్లో ఒకే వాహనాన్ని వినియోగించడం ద్వారా ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా ప్రభుత్వ వ్యయాలు కూడా ఆదా అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ చర్య ప్రజల్లో ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని రెండేళ్ల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





**బనగానపల్లె జూన్ 19 నంది పత్రిక** గత ఐదేళ్ల వైసిపి పాలనలో రెండేళ్ల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో కూటమి రెండేళ్ల పాలనపై విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సభలో మంత్రి పాల్గొని రెండేళ్ల కూటమి పాలనలో స్థానికంగా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలంతా గమనించాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు.అంతకు ముందు సభకు హాజరైన మంత్రికి స్థానిక నాయకులచే ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత వైసిపి విధ్వంస పాలన పై విరుచుకు పడ్డారు .ఒక్క ఛాన్స్ అంటే ప్రజలు దయ తలచి అధికారం ఇస్తే విధ్వంస పాలన సాగించారు.ప్రజావేదిక కూల్చి వేతతోనే మీ రాక్షస పాలన ఆరంభించారు.వై నాట్ 175 అంటే ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకు పరిమితం చేశారు.సూపర్ 6 ను దశలవారీగా విజయవంతంగా అమలు చేస్తున్నాము.వైసిపి నేతలు అధికారం లేకపోతే రెండేళ్లలోనే రోడ్డు ఎక్కే పరిస్థితి నెలకొంది.స్థానికంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రెండేళ్లలో అభివృద్ధి ఏమీ జరగలేదని దుష్ప్రచారం చేస్తున్నారు వైసీపీ నేతలు అసలైన మోసగాళ్లు.. వెన్నుపోటు దారులు..అందుకే ప్రజలు వారి వెన్ను విరిసి 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ తల్లికి వందనం పథకం తో ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది పిల్లలకు అందిస్తున్నాము,స్త్రీ శక్తి, దీపం 2 ద్వారా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా అందిస్తున్నాం నిజాయితీగా డీఎస్సీ ఉద్యోగాలు సాధించిన 16 వేల కుటుంబాలను గొడ్డలి పార్టీ నేతలు అవమానపరుస్తున్నారు.ప్రభుత్వాన్ని విమర్శించే క్రమంలో 16 వేల టీచర్లను కించపరుస్తున్నారన్న విషయం మర్చిపోతున్నారు.గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ పోస్ట్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.స్త్రీ శక్తి బస్సులు లేవంటూ స్థానిక మాజీ ఎమ్మెల్యే విమర్శలు చేస్తున్నాడు.. వారి స్వగ్రామం, బంధువుల గ్రామం ఎక్కడికైనా వచ్చి నిరూపించడానికి మేము సిద్ధం నేడు బనగానపల్లెలో దాదాపు రూ. 1800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం.దద్దనాల ప్రాజెక్టును తిరిగి పునరుద్ధరించాం.బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 212 కోట్లతో రోడ్లు, వంతెనలు, కల్వర్టులు అభివృద్ధి చేస్తున్నాం.151 కిలోమీటర్ల ఎన్ హెచ్ రహదారులు రూ. 177 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నాం.కేవలం ఒక గ్రామపంచాయతీ అయిన బనగానపల్లెకు ఆర్డీఓ ఆఫీస్ రావడం ఒక చరిత్ర.గతంలో బనగానపల్లె నియోజకవర్గంలోని రెండు మండలాలు డోన్ లో కలిపిన అసమర్థుడు మాజీ ఎమ్మెల్యే అని అన్నారు.నేడు బనగానపల్లె రూపురేఖలు మార్చుతున్నాం.. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రూ. 2–3 కోట్లతో మౌలికపాయాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. కార్యక్రమం లో జనసేన కూటమి నాయకులు పాల్గొన్నారు.





# పాఠశాల బస్సు పునరుద్ధరించాలని మంత్రికి విద్యార్థుల అభ్యర్థన



**మర్రిపాడు జూన్ 19నంది పత్రిక :** చుంచులూరు, పడమటి నాయుడుపల్లి పంచాయతీల నుండి నందవరం మోడల్ స్కూల్ మరియు మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే విద్యార్థులు కూటమి ప్రభుత్వ విజయోత్సవ వేడుకల సందర్భంగా ఆత్మకూరుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి రద్దు చేసిన పాఠశాల బస్సును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల సమస్యను విన్న మంత్రి వెంటనే స్పందించి,ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌ను పిలిపించి విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవల సిందిగా ఆదేశించారు.మంత్రి హామీతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియచేశారు.అనంతరం విద్యార్థులు,తల్లిదండ్రులు ఆత్మకూరు ఆర్టీసీ డిపోను సందర్శించి డిపో మేనేజర్‌ను కలిసి బస్సు రద్దు కారణంగా పాఠశాలకు వెళ్లడానికి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేసి,వెంటనే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు.దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా బస్సు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నంద్యాల జిల్లా అధికారులు వన్ మంత్ ఫోర్ విజిట్ కార్యక్రమం

### "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో

### "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ప్రత్యేక కార్యక్రమం

### ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలి...

### జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్

**నంది పత్రిక ఆత్మకూరు....** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఇది చక్కని అవకాశం అని జిల్లా ఎస్పీ తెలిపారు. నేడు ఈ కార్యక్రమం ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఎం.ఎం. ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా. రాజశేఖర్ రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మరికొందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులు వారి వారి శాఖల వారీగా ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తారని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజల నుంచి అందిన వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని.....** 1.ఆత్మకూరు పట్టణానికి చెందిన ఆది నారాయణమ్మ, సర్వే నంబర్ 971లో ఉన్న తన 3 ఎకరాల భూమిని బాలస్వామి అనే వ్యక్తి ఆక్రమించి సాగు చేస్తున్నాడని ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 2.మా ఇంటిని వేరే వాళ్లకి బాడుగకు ఇచ్చాము. కానీ ఇప్పుడు వారిని ఖాళీ చేయండి అని అడిగితే ఇల్లు ఖాళీ చేయడం లేదు.కావున మాపై దయ ఉంచి ఇల్లు ఖాళీ చేపించగలరని ఆత్మకూరు పట్టణం కొత్తపేట కాలనీకి చెందిన మున్వర్ బేగం జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. ఈ మీటింగ్ లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరడమైనది




# నీట్ పరీక్షకు కట్టుతిట్టమైన భద్రతా ఏర్పాట్లు....

### నంద్యాల జిల్లాలో 05 సెంటర్లలో పరీక్ష వ్రాయనున్న 1521 మంది విద్యార్థులు....

### ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒక ఉన్నత స్థాయి అధికారి నియామకం.....

**నంద్యాల క్రైం, జూన్ 19(నంది పత్రిక):–** నంద్యాల జిల్లాలో ఈనెల 21వ తేదీ అనగా ఆదివారం నిర్వహించనున్న నీట్ పరీక్షకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో 05 సెంటర్లలో సుమారు 1,521 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. నంద్యాల గవర్నమెంట్ కాలేజ్ లో 02 సెంటర్లు, పాలిటెక్నిక్ కళాశాలలో 02 సెంటర్లు, ఆర్టీసీ బస్టాండ్ వద్దగల గర్ల్స్ హై స్కూల్ వద్ద ఒక సెంటర్లో నీట్ పరీక్ష నిర్వహించనున్నారన్నారు. ఒక్కో పరీక్షా కేంద్రం వద్ద ఒక ఉన్నత స్థాయి అధికారిని ఏర్పాటు చేయడంతో పాటు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని విద్యార్థులు సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మీ హాల్ టికెట్ నందు సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టు ఉదిత్తమైన భద్రత ఏర్పాట్లు చేశామని సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే 100/112 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ముఖ్య గమనిక ఏమనగా నీట్ పరీక్షకు సంబంధించి సోషల్ మీడియా ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు చేసిన అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



# బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ





**సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాట యోధుడు రాహుల్ గాంధీ**

**ప్రజాస్వామ్య పరిరక్షకుడు మరియు భారత్ జోడో స్ఫూర్తితో ముందుకు సాగుతున్న రాహుల్ గాంధీ**

**యువ భారత ఆశయాలకు ప్రతీక రాహుల్ గాంధీ**

**కర్నూలు డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**

**కర్నూలు సిటీ నందిపత్రిక** భారత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వివిధ సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు." భారత్ జోడో యాత్ర ద్వారా దేశాన్ని ఏకం చేసిన రాహుల్ గాంధీ ఈ దేశ యువతకు స్ఫూర్తి. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అలుపెరగని పోరాటం చేస్తోంది. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగుల హక్కుల కోసం ఆయన చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది."అని "రాహుల్ గాంధీ ఆశయాల స్ఫూర్తితో కర్నూలు జిల్లాలో ప్రతి గడపకూ కాంగ్రెస్ సిద్ధాంతాన్ని తీసుకెళ్తాం. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ని ప్రధానిగా చూడటమే మా లక్ష్యం" అని క్రాంతి నాయుడు అభిప్రాయపడ్డారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు 50 మంది యువకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని పార్టీ కార్యాలయ ఆవరణలో చెట్లు నాటారు. అనంతరం రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, రాష్ట్ర నాయకులు యం పాట్రిక్ డేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై క్రాంతి నాయుడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సజ్జాద్ హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత, రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పగిడాల అమన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాట్రిక్ డేవిడ్, ఓబీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కె భాగ్య లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న స్వామి డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రియాజుద్దీన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, కల్లూరు ప్రభాకర్, వశీ భాష, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ దూద్ పీరా మొదలగువారు అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# నేడు (జూన్ 20) రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలి విడత నిధులు జమ

**జిల్లాలో 1,88,987 మంది రైతు కుటుంబాలకు రూ.68.93 కోట్ల ఆర్థిక సహాయం**

**రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం, బ్యూరో చీఫ్ జూన్ 19, నంది పత్రిక** రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం, వ్యవసాయ పెట్టుబడి భారం తగ్గించడం మరియు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత ఆర్థిక సహాయాన్ని జూన్ 20వ తేదీన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన భూ యజమాన రైతు కుటుంబాలకు సంవత్సరానికి మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేస్తోందన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా సంవత్సరానికి రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అదనంగా రూ.14,000 అందజేస్తోందని వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కో రైతు కుటుంబానికి రూ.5,000, కేంద్ర ప్రభుత్వం తరఫున రూ.2,000 చొప్పున మొత్తం రూ.7,000 నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,88,987 మంది రైతు కుటుంబాలకు రూ.68.93 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకం కింద 1,03,761 మంది రైతులకు రూ.51.88 కోట్లు, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ పథకం కింద 85,226 మంది రైతులకు రూ.17.05 కోట్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించబడుతుందని తెలిపారు. అదే సమయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్ నుండి పీఎం కిసాన్ 23వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని చెప్పారు. రైతులు ఈ పథకం ప్రయోజనాలు సకాలంలో పొందేందుకు తప్పనిసరిగా వ-ఖ్‌జ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, అలాగే తమ వివరాలను గ్రామ/వార్డు సచివాలయ హౌస్ హోల్డ్ డేటాబేస్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. అర్హత, చెల్లింపులు లేదా ఇతర అంశాలపై ఏవైనా సందేహాలు ఉంటే సమీప రైతు సేవా కేంద్రం, వ్యవసాయ శాఖ కార్యాలయం లేదా గ్రామ/వార్డు సచివాలయంను సంప్రదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు అందాల్సిన ప్రతి రూపాయి ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం

## కొనసాగుతున్నాయి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**వెన్నుపోటు రాజకీయాల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు**

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**కార్యకర్తలే మా బలం**

**భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి**

**అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలకు భూమా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**

**భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి**

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 19, నంది పత్రిక** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ సమాంతరంగా కొనసాగుతున్నాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి రాజకీయ కక్షసాధింపులకే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రజలపై, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేయడం తప్ప ప్రజలకు ఉపయోగపడే ఏ పనులు చేయలేదన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గం కూడా అభివృద్ధి బాటలో వేగంగా పయనిస్తోందని, గ్రామాలు, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. "వెన్నుపోటు రాజకీయాల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదనీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. అభివృద్ధిని చూపించి ఓట్లు అడిగే హక్కు కూటమి ప్రభుత్వానిదేనని

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి , మాట్లాడుతూ కార్యకర్తలే మా బలం భూమా కుటుంబ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు, టిడిపి పార్టీకి కూటమి ప్రభుత్వానికి వెన్నెముక కార్యకర్తలే అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీ జెండాను భుజాన వేసుకొని పని చేసిన ప్రతి కార్యకర్తకు భూమా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

కార్యకర్తల సమస్యల పరిష్కారానికి నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను, మనది ఒక పెద్ద కుటుంబం భూమా కుటుంబం అంటే కేవలం ఒక కుటుంబం కాదు వేలాదిమంది కార్యకర్తలు అభిమానులు ప్రజలతో కూడిన బలమైన కుటుంబం ఈ కుటుంబంలో విభేదాలకు తావు లేకుండా అందరం ఐకంగా ముందుకు సాగాలన్నారు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు, కూటం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి ముందుకు సాగుతుంది నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్తలతో కలిసి పని చేస్తామన్నారు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు .టిడిపి పరిశీలకులు మురళి , బిజెపి నాయకులు లక్ష్మిరెడ్డి, జనసేన నాయకులు మల్లయ్య , ప్రసంగించారు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# జూన్ 21న భీమవరం కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్‌లో 1500 మందితో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**జిల్లావ్యాప్తంగా 5,079 కేంద్రాల్లో 3,99,937 మంది పాల్గొనేలా ఏర్పాట్లు**

**యోగాంధ్రలో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా**

**ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 19, నంది పత్రిక**ప్రజల ఆరోగ్య పరిరక్షణకు యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21వ తేదీన భీమవరం కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్‌లో 1,500 మందితో భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర" కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానాన్ని సాధించిందన్నారు. సిటిజన్ రిజిస్ట్రేషన్స్, యోగా ట్రైనర్ల శిక్షణ, పౌరుల మ్యాపింగ్, వేదికల నమోదు, గ్రామస్థాయి పోటీల నిర్వహణ వంటి అంశాల్లో జిల్లా ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 5,079 కేంద్రాల్లో 3,99,937 మంది పాల్గొనేలా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన 3,82,582 మంది నమోదు లక్ష్యాన్ని అధిగమించి, 3,99,937 మందిని యోగా కార్యక్రమంలో భాగస్వాములుగా చేర్చడం జరిగిందన్నారు. భీమవరం కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జిల్లా స్థాయి ప్రధాన కార్యక్రమంలో సుమారు 1,500 మంది పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని పేర్కొన్నారు.యోగాభ్యాసాన్ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లేందుకు జిల్లాలో విస్తృత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 13 మంది యోగా గురువుల ద్వారా 234 మంది మాస్టర్ ట్రైనర్లను తయారు చేయగా, వారు మరో 1,026 మందికి శిక్షణ అందించారని చెప్పారు. అలాగే జిల్లాలోని 535 స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ప్రతి స్వర్ణ కార్యాలయం నందు కనీసం 20 మందికి శిక్షణ ఇచ్చి, వారు ఒక్కొక్కరు 40 మందికి యోగా శిక్షణ అందించే విధంగా చర్యలు చేపట్టామని వివరించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో 1,331 మంది విద్యార్థులు, మహిళలు, పురుషులు పాల్గొనగా, వారిలో ప్రతిభ కనబరిచిన 31 మంది జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక గొప్ప సాధనమని, జిల్లాలోని ప్రతి పౌరుడు జూన్ 21న నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పాలన కేంద్రాలను ప్రతి తల్లి సద్వినియోగం చేసుకోవాలి






**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**స్వయం సహాయక సంఘాల్లో చేరి మహిళలు ఆర్థికంగా ఎదగాలి**

**మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరాలి**

**మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.**

పాలనా కేంద్రాలను ప్రతి తల్లి సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు తన సరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని రక్షాపురం, అరుంధతి నగర్‌లో ఏర్పాటు చేసిన పాలన అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ తో కలసి ఆమె ప్రారంభించారు. ఎస్‌బీఐ ఫౌండేషన్ మద్దతుతో మొబైల్ క్రెచెస్ సంస్థ భాగస్వామ్యంతో అమలు చేస్తున్న "ఎస్‌బీఐఎఫ్ ముస్కాన్: ప్రొవైడింగ్ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ త్రూ మోడల్ అంగన్‌వాడీ కమ్ క్రెచెస్" ప్రాజెక్టు కింద ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి ముందు మంత్రి కేంద్రాన్ని ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన విద్యా విభాగాలు, పోషకాహార కార్నర్, ఆరోగ్య పర్యవేక్షణ విభాగం, విశ్రాంతి గది, చిన్నారుల ఆట స్థలాలు, అభ్యాస వనరులను పరిశీలించారు. క్రెచ్ సిబ్బంది నిర్వహిస్తున్న కార్యకలాపాలు, చిన్నారుల అభ్యాస కార్యక్రమాల ప్రదర్శనలను ఆమె తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లల తల్లులు, స్థానిక ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలు, శ్రామిక కుటుంబాలు, అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు పాలన కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పిల్లల సంరక్షణ బాధ్యతల కారణంగా అనేక మంది మహిళలు ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని, అలాంటి పరిస్థితులను అధిగమించేందుకు సురక్షితమైన, నాణ్యమైన, అందుబాటులో ఉన్న శిశు సంరక్షణ సేవలను పాలన కేంద్రాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాలన కేంద్రాల్లో చేర్చుకోవచ్చని తెలిపారు. మూడు సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాత అదే పిల్లలు అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా నిరంతర విద్యా, అభివృద్ధి సేవలను పొందవచ్చని చెప్పారు. శిశువు జీవితంలోని తొలి వెయ్యి రోజులు శారీరక, మానసిక, మేధో వికాసానికి అత్యంత కీలకమని మంత్రి వివరించారు. ఈ దశలో పోషకాహారం, ఆరోగ్య పర్యవేక్షణ, ప్రేరణాత్మక అభ్యాసం, సమగ్ర సంరక్షణ అత్యంత అవసరమని తెలిపారు. ప్రభుత్వంతో భాగస్వామ్యం చేస్తూ ఆదర్శ అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ఫౌండేషన్, మొబైల్ క్రెచెస్ సంస్థలను మంత్రి అభినందించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అనుకూలంగా విద్యా సామగ్రి, బొమ్మలు, అభ్యాస వనరులు, శిశు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. పాలన కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సేవలను ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని, అర్హులైన పిల్లలందరినీ తప్పనిసరిగా నమోదు చేయించాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి ప్రభుత్వం అందిస్తున్న జీవనోపాధి, ఆర్థిక సాధికారత అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రభుత్వం విస్తృతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం మహిళా సంఘాలకు సుమారు రూ.61 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలను అందించిందని మంత్రి వెల్లడించారు. ఈ అవకాశాలను మహిళలు వ్యాపారాలు, స్వయం ఉపాధి, ఆదాయ వృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరారు. పాలన పథకం మిషన్ శక్తి కింద అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకమని అధికారులు వివరించారు. ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నాణ్యమైన డే కేర్, శిశు సంరక్షణ సేవలు అందించడం, పోషకాహారం, ఆరోగ్య ఫలితాలు మెరుగుపరచడం, ప్రాథమిక విద్యాభివృద్ధికి తోడ్పడటం, మహిళల ఉపాధి అవకాశాలను పెంపొందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. పాలన కేంద్రాల ద్వారా డే కేర్ సేవలు, పర్యవేక్షణ, అదనపు పోషకాహారం, బాల్య విద్యా కార్యకలాపాలు, ఆరోగ్య పర్యవేక్షణ, అవసరమైనప్పుడు వైద్య సేవలకు అనుసంధానం, సురక్షితమైన శిశు స్నేహపూర్వక వసతులు అందించబడుతున్నాయి.

**హైదరాబాద్ జిల్లాలో మిషన్ శక్తి..** మొబైల్ క్రెచెస్ సంస్థ సహకారంతో, ఎస్‌బీఐ ఫౌండేషన్ మద్దతుతో మొత్తం ఐదు పాలన అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. అమీర్‌పేట్ సెక్టార్‌లోని బాల్కంపేట్-2, రెహ్మత్‌నగర్ సెక్టార్ లోని ఆరోగ్యనగర్, సీతాఫల్‌మండి సెక్టార్‌లోని చిలకలగూడ, అడ్డగుట్ట సెక్టార్‌లోని ఏసీఎస్ నగర్, గౌలిపురా సెక్టార్‌లోని అరుంధతి నగర్-2 ప్రాంతాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టు రెండు సంవత్సరాల పాటు పైలట్ ప్రాతిపదికన అమలుకానుంది. మొబైల్ క్రెచెస్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఈ కార్యక్రమం కొనసాగనుంది. పథకం అమలులో భాగంగా ప్రతి క్రెచ్ వర్కర్‌కు నెలకు రూ.5,500, ప్రతి క్రెచ్ హెల్పర్‌కు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు అధికారులు తెలిపారు. ఐసీడీఎస్ నిబంధనల ప్రకారం సిబ్బంది నియామకాలు చేపట్టబడతాయని పేర్కొన్నారు. మంత్రి పర్యటనకు ముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా కేంద్రాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులు, కేంద్రంలో విద్యార్థుల సంఖ్య, మెనూ విధానం అమలు తదితర అంశాలపై తెలుసుకున్నారు. హైదరాబాద్ జిల్లాలో పాలన పథకం అమలుకు సంబంధించి జిల్లా సంక్షేమ అధికారికి సుమారు రూ.2,67,200 నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రత్యుష్ మెహ్రోత్రా, ఎస్‌బీఐ ఫౌండేషన్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజారామ్ చవాన్, మొబైల్ క్రెచెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరశ్రీ ఘోష్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు జేడీ మోతి, అక్కేశ్వర్ రావు, సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, బాలల సంరక్షణ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేంద్ర గౌడ్, చౌడా శ్రీనివాసరావు, నాగిళ్ల శ్రీనివాస్, దుంపనబోయిన శ్రీనివాస్, యాముసాగర్, జిమ్ వేణు, చందు గౌడ్, సుశాంత్, తౌఫిక్, బిల్లా వెంకట్, చోటు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ వారోత్సవాల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం



భారత ప్రభుత్వం చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ వారోత్సవాల సందర్భంగా మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి శారద నషా ముక్త్ భారత్ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శారద గారు మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు మరియు ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం

## ప్రతి 12 వారాల్లోపు గర్భిణీ స్త్రీ హెచ్పిసిఎల్ పరీక్ష చేయించాలి



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, కార్యాలయ అధికారులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి వారాల్లోపుగర్భిణీ స్త్రీ కి హెచ్పిసిఎల్ పరీక్షలు చేయించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. జిల్లాలో 12 వారాల్లోపు గర్భిణీ స్త్రీలు 17,898 పరీక్షలు చేయగా అందులో 15 గర్భిణీ స్త్రీలకు సికిల్ సెల్ క్యారియర్స్ గా పాజిటివ్ వచ్చిందని తెలియజేశారు. ప్రతి సంవత్సరం జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు ఈ దినోత్సవంను నిర్వహిస్తున్నారని తెలిపారు. సికిల్ సెల్ అనీమియా అనేది వంశపారంపర్యంగా సంక్రమించే రక్త సంబంధ వ్యాధి . ఈ వ్యాధిలో ఎర్ర రక్త కణాలు సాధారణ గుండ్రటి ఆకారంలో కాకుండా కొడవలి ఆకారంలో మారి శరీరానికి తగినంత ఆక్సిజన్ సరఫరా చేయలేవు అని తెలియజేశారు. సికిల్ సెల్ అనీమియా నివారణలో భాగంగా వివాహానికి ముందు, గర్భధారణ సమయములో సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించాలని వైద్యాధికారులను, సిబ్బందిని కోరారు. వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతైనా అవసరమని ఆ దిశగా అవగాహన కార్యక్రమలలూ చేపట్టాలని సూచించారు. ముందస్తు నిర్ధారణ, సరైన వైద్య చికిత్స పొందడం ఎంతో అవసరం అని తెలియజేశారు. జన్యు సలహాలు (జెనెటిక్ కౌన్సిలింగ్) తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా:శ్రీధర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, అదనపు జిల్లా వైద్యాధికారి డా:అనిత, డా: సాయిబాబా, సికిల్ సెల్ నోడల్ అధికారి, పోగ్రామ్ ఆఫీసర్స్ డా : శ్రీకళ, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, క్యా కార్యాలయ అధికారులు, సుమారుగా 200 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ది స్పైస్ కిచెన్‌లో బొద్దింకల బెడద..



**ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి**

**నిల్వ ఆహారంలో పురుగులు, ఫ్రీజర్‌లో పాత ఆహారం, పరిశుభ్రత లోపాలు గుర్తింపు**

**యాజమాన్యానికి ఇంప్రూవ్‌మెంట్ నోటీస్ జారీకి ఆదేశాలు**

సైబరాబాద్ పరిధిలో నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ తనిఖీలలో భాగంగా పీఎన్ఆర్ ఎంపైర్ లోని ది స్పైస్ కిచెన్ రెస్టారెంట్‌లో తీవ్ర ఆహార భద్రతా ఉల్లంఘనలు వెలుగుచూశాయి. సిఎంసీ ఫుడ్ సేఫ్టీ బృందాలు నిర్వహించిన తనిఖీలలో వంటగది, ఫ్రీజర్, నిల్వ గదుల్లో భారీగా బొద్దింకలు సంచరిస్తున్నట్లు గుర్తించారు. అలాగే నిల్వ ఉంచిన ఆహార పదార్థాల్లో ధాన్య పురుగులు కనిపించగా, ఫ్రీజర్‌లో పాత, నిల్వ గడువు ముగిసిన ఆహార పదార్థాలను అధికారులు గుర్తించారు. ఆహార పదార్థాలపై సరైన లేబులింగ్, తేదీల నమోదు లేకపోవడం, ముడి చికెన్‌ను కవర్ చేయకుండా నిల్వ చేయడం, శాఖాహార, మాంసాహార పదార్థాలను కలిపి ఉంచడం వంటి లోపాలు బయటపడ్డాయి. వాష్ ఏరియా వద్ద పరిశుభ్రత లోపించడం, నేల దెబ్బతిన్న స్థితిలో ఉండటం కూడా తనిఖీల్లో వెల్లడైంది. అయితే ఆహార తయారీ సిబ్బంది హెయిర్‌నెట్‌లు, అప్రాన్‌లు ధరించి ఉండటం వంటి కొన్ని మంచి పద్ధతులు కూడా అధికారులు గుర్తించారు.పరిశుభ్రత అంచనాలో 108 మార్కులకు గాను కేవలం 60 మార్కులు (56 శాతం) మాత్రమే సాధించిన ఈ సంస్థకు ఇంప్రూవ్‌మెంట్ నోటీస్ జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పెస్ట్ కంట్రోల్, పరిశుభ్రత నిర్వహణ, ఆహార నిల్వ విధానాల్లో వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సైబరాబాద్ పరిధిలో ఇలాంటి ఫుడ్ సేఫ్టీ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం



చేశారు



# ఒక పాఠశాల పక్కనే మరో పాఠశాల..? నిబంధనల అమలుపై ప్రశ్నలు

**అక్రమ విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని చెబుతున్న అధికారులు**

**కానీ క్షేత్రస్థాయిలో తనిఖీలు ఎక్కడ?**

కూకట్‌పల్లి ప్రాంతంలో ఒక విద్యాసంస్థకు ఆనుకుని మరో ప్రీ -స్కూల్/డే కేర్ కేంద్రం నిర్వహించబడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం తరచూ అక్రమంగా నడుస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తున్నప్పటికీ,

పలుచోట్ల తనిఖీలు నిర్వహించకపోవడం పట్ల సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

సంబంధిత విద్యాసంస్థకు అవసరమైన అనుమతులు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, భవన భద్రత, పార్కింగ్, ఇతర నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి,

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సంస్థలు ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# దూలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




దూలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో లౌకికవాదాన్ని, రాజ్యాంగ విలువులను కాపాడేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. 'భారత్ జోడో యాత్ర' ద్వారా ఆయన ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, వెంకటేశ్వరరావు, నరేందర్, నాగేశ్వరరావు, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com